RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

సంపుటి : 25 ‖ సంచిక :266 ‖ హైదరాబాద్ ‖ సోమవారం, డిసెంబర్ 09, 2024 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

News from the Unreached AMS NEWS

www.ashishmediaservices.blogspot.com

Contant No. : 7075458621

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

## జయ జయహే తెలంగాణ.. జననీ జయకేతనం...



# తెలంగాణ తల్లి

ప్రారంభకులు :
గౌరవ ముఖ్యమంత్రివర్యులు
శ్రీ. ఎ. రేవంత్ రెడ్డి గారు

తేదీ : 09 డిసెంబర్, 2024
సమయం : సాయంత్రం 6 : 05 గం.లకు,
స్థలం : డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయం

జారీ చేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

# సంపాదకీయం

## విద్యా భోధన ఎలా ఉండాలంటే..!

తరగతి గదిలో పాఠాలు చెప్పడమంటే.. ఒక తరం తలరాతను రాయడం. ఒక దేశం భవితకు పునాది వేయడం. చిన్నారుల చెయ్యి పుచ్చుకొని విజ్ఞాన వనంలో విహరింపజేయడం, మంచేదో చెడేదో చెబుతూ విద్యార్థుల వ్యక్తిత్వానికి విలువల వన్నెలద్దడం గురువులు చేసే పని. అలాంటి గురువులందరూ భారతీయ సంస్కృతి లో సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపాలయ్యారు. 'ఆచార్య దేవోభవ' అన్న మాటకు అర్థం చెబుతూ బడి పిల్లలను సొంత బిడ్డలుగా చూసుకునే ఉపాధ్యాయులు నేటికీ కోకొల్లలు. పేద కుటుంబాల చిన్నారులకు ఫీజులు కట్టి పుస్తకాలు కొనిచ్చే మాస్టార్లు, వ్యక్తిగత శ్రద్ధతో వినూత్న బోధనా పద్ధతులతో విద్యార్థులను సానపట్టే టీచర్లూ గణనీయంగానే ఉన్నారు. సమాజంలోని కుళ్లంతా పసిపిల్లల మెదళ్లలోకి చొరపడకుండా జాగ్రత్తగా పాఠాలు చెప్పే ఉపాధ్యాయులతో విద్యార్థుల భవిష్యత్తు ఆశాజనకంగా మారుతుంది. సమానత్వం, లౌకికవాదం వంటి రాజ్యాంగ విలువల గురించి చెబుతూ పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిందీ వారే. ఆరోగ్యకరంగా, గౌరవప్రదంగా, స్వేచ్ఛగా ఎదిగేందుకు చిన్నారులకు అన్ని అవకాశాలూ, సదుపాయాలూ కల్పించాల్సింది రాజ్యమేనని 39(ఎఫ్) రాజ్యాంగ అధికరణ స్పష్టంగా చెబుతోంది. ఇందుకు అనుగుణంగా సర్కారు బడుల్లో పిల్లలకు అటువంటి సురక్షిత వాతావరణం కల్పించవలసింది ఉపాధ్యాయులు. ఓర్పుగా నేర్పుతో పాఠాలను పిల్లలకు కరతలామలకం చేయడం ఉపాధ్యాయుల విధ్యుక్తధర్మం. చిన్నారులపై శారీరక, మానసిక వేధింపులు లేకుండా అర్థమయ్యేలా బోధన సాగాలి. ఇందుకు ఒక్కో ఉపాధ్యాయుడిది ఒక్కో శైలిలో బోధన ఉంటుంది. ఆ శైలి విద్యార్థులకు అర్థమయ్యేలా ఉండాలి. శరవేగంగా మారుతున్న ప్రపంచ అవసరాలకు అనుగుణంగా పాఠశాలల స్వరూపం, ఉపాధ్యాయుల బోధన తీరును సంస్కరించవలసిన అవసరముంది. ప్రస్తుత విద్యావ్యవస్థ విద్యార్థులను ఏళ్ల తరబడి ఓ మూస విధానంలో నడిపిస్తూ అందరినీ ఒకే తరహాలో ఉండే నమూనాలుగా తయారు చేస్తోంది. తరగతి గది అనేది విద్యార్థులు ఏం నేర్చుకోవాలో బోధించేది కాదు. తమంతట తాము తెలుసుకోవానికి ప్రోత్సహిస్తూ తమ ఆసక్తులను గుర్తెరిగి వాటిని ఎలా పెంపొందించుకోవాలో తెలియజేసే మార్గదర్శిలా ఉండాలి. ఈ మేరకు జాతీయ విద్యా విధానం 2020 ప్రతిపాదించినట్లుగా విద్యా సంస్కరణలు జరగాలి. పిల్లల మానసిక వికాసం పెంపొందించేలా మూడేళ్లలోపు చిన్నారుల విద్యపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి. ప్రాథమిక స్థాయి తరగతుల బోధన ప్రధానంగా చదవడం, రాయడంపైన ఉంటుంది. పరిశీలన, అవగాహన, సృజనాత్మకత, ఆలోచనాత్మకత వంటి విషయాలు చదవడం, రాయడం ద్వారా అబ్బుతుంది. ఇందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రధానంగా దోహదపడుతారు. తరగతి గదిలో లేదా ఇంటి వద్ద తగినన్ని కథల పుస్తకాలు, పోస్టర్లు, మ్యాగజైన్లు, వార్తా పత్రికలు, న్యూస్ లెటర్లు, బొమ్మలతో కూడిన వ్యాఖ్యానాలు, వివిధ విషయాలు తెలియపరిచే కరపత్రాల వంటి సామాగ్రి ద్వారా చదుకోవాలనే వాతావరణం కల్పించడం ఎంతో అవసరం. ఇది కాస్త అనుభవాత్మక అభ్యసన వైపు మళ్ళిస్తుంది. వినడం, మాట్లాడం, చదవడం, రాయడం ప్రధానాంశంగా ప్రాథమిక విద్యా ప్రామాణికల పట్టికలో చేర్చిన విషయం తెలిసిందే. పిల్లల అభ్యసనా ప్రక్రియలో తల్లిదండ్రుల పాత్ర ప్రధానమైనది. ఇంటి వద్ద పిల్లల ప్రగతి, వారి చదువు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. చదువుకు అవసరమయ్యే సామాగ్రి, అనువైన వాతావరణం కల్పించాలి. విద్య వైపు దృష్టి మరల్చడానికి అవసరమయ్యే అధిక పరిజ్ఞానాన్ని అందివ్వడానికి తోడ్పడాలి.మెదడు, మేధస్సుకు సంబంధించిన విద్యను పిల్లలకు అందివ్వడంలో అతి జాగరూకతతో వ్యవహరించాలి. మేధస్సు పెరిగి, అవగాహన పెంపొందించేందుకు వీలుగా చర్యలుండాలి. చిన్నారులు తమ చుట్టూ ఉన్న పరిసరాలను గమనిస్తూ, ఎలా ప్రతిస్పందిస్తున్నారనే అంశాన్ని అధ్యయనం చేయాలి. ఈ సామర్థ్యం పెంపొందేలా విద్య ఉండాలి. ముఖ్యంగా దృశ్య శ్రవణ మాధ్యమాలకు స్పందన ఎలా ఉందనే విషయాన్ని గమనంలోకి తీసుకోవాలి. రంగులను గుర్తించడం, వివిధ ఆకృతులను పసిగట్టడంలో ప్రతిస్పందించే తీరును గమనించాలి. ఇందుకు అనువైన వాతావరణం, బోధన ఉండాలి. తక్కువ ఖర్చులో దొరికే 'లెర్నింగ్ ఎయిడ్స్'ను రూపొందించాలి. వాటిలో ఎక్కువగా పిల్లలు ఆడుకునే రంగుల వస్తువులు, వివిధ ఆకృతుల బిళ్లలు, బొమ్మలు, టోపీలు, పడవలు వంటి వాటిని కాగితాలతో తయారు చేసి చూపాలి.బోధనలో భాగంగా చాలా మంది ఉపాధ్యాయులు బొమ్మలను ఉపయోగిస్తుంటారు. పర్యావరణానికి నష్టం కలిగించే పాలిథిన్‌ను పక్కనపెట్టి వస్త్రం, తోలు, కాగితంతో పిల్లల చెంతే ప్రయోగశాలను తలపించే బొమ్మలు రూపొందిస్తుంటారు. డ్రాయింగ్ షీట్స్, న్యూస్ పేపర్లు, కత్తెర ఉపయోగించి ఆకట్టుకునేలా అస్థిపంజరం, ఊపిరితిత్తులు, కిడ్నీ తదితర బోధనోపకరణాలు రూపొందించి, వీటిని పిల్లల ముందు ప్రదర్శిస్తూ పాఠాలు బోధిస్తున్నారు. పర్యావరణ హితంగా రంగురంగుల వస్త్రాలతో కాకి, చిలుక తదితర మరెన్నో బొమ్మలను తయారుచేసి పాఠాలను అర్థవంతంగా చెప్తున్నారు. జంతువులు, పక్షులు, మనుషులు ఇలా రకరకాలైన తోలు బొమ్మలను తయారు చేస్తూ ఆహ్లాదకర వాతావరణంలో పాఠాలు బోధిస్తున్నారు. బెలూన్లు, వాడిపారేసిన వస్తువులతో లోలకం, బారోమీటర్, ధ్వని ప్రసరణ, విద్యుత్ అయస్కాంత తరంగాలను గుర్తించే పరికరాలను ప్రయోగాల కోసం తయారు చేస్తూ విద్యార్థులను ఆకట్టుకుంటున్నారు. చిన్నపాటి మోటార్, స్విచ్చులు, వైర్, టైర్లు, కబోర్డులు, బ్యాటరీలను ఉపయోగించి రిమోట్ కారును తయారుచేస్తూ ఉత్సాహంగా పాఠాలను జీర్ణించుకుంటున్నారు. ప్రాథమిక విద్య రెండవ దశలో పిల్లలకు వర్ణమాలను నేర్పడం, అంకెలూ రంగులను గుర్తించేలా చూడటం, మాతృభాషలో మాట్లాడించడం ముఖ్యం. ఆకృతులను సరిపోల్చడం, ధ్వనులను అనుకరించడం, వేరుపరచడం, డ్రాయింగ్, సంగీతం, నాట్యం, చిత్రలేఖనం వంటివి పరిచయం చేయడంపై దృష్టి సారించాలి. పజిల్స్ పూరించడం, చుక్కలు కలపడం, కథలు చెప్పడం, గీతాలు వల్లె వేయడం, పద్యాలు చెప్పడం వంటి వాటిపై పిల్లలకు మక్కువ పెంచాలి. చదువు పుస్తకాలకు పరిమితం కాకుండా, ఆటపాటల ద్వారా అక్షర జ్ఞానాన్ని, పరిసరాలపై అవగాహనను ఏర్పరచే ప్రయత్నం జరగాలి. ఇందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలకు నిచ్చెనలా తోడ్పడాలి. అప్పుడే భావితరానికి సరికొత్త ప్రపంచం అందించడానికి వీలవుతుంది. మానవ వనరుల అభివృద్ధిలో ఇదొక సరికొత్త పంథాగా నిలుస్తుంది. మెరుగైన సమాజం ఆవిష్కృతమవడానికి ఆస్కారమేర్పడుతుంది.

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన పూర్వాపరాలు

డిసెంబర్ 9.. 2009న కేంద్రం దిగి వచ్చి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో సువర్ణాక్షరాలతో లిఖించ బడిన దినం. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సాఫల్య సాకార ప్రక్రియకు శ్రీకారం చుట్టిన దినం. ఇది ప్రత్యేక చారిత్రక సందర్భం. 2009 నవంబర్ 29న భారాస అధినేత, తాజా మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ మొదలు పెట్టిన ఆమరణ దీక్ష మలి దశ ఉద్యమంలో కీలక ఘట్టంగా నిలిచి, ఢిల్లీ పాలకుల చేత రాష్ట్ర ఏర్పాటు ప్రకటనకు మూలమైన నేపథ్యం, కేసీఆర్ ఆమరణ దీక్ష సందర్భం, క్రమాను గత సంఘటనల క్రమాన్ని మననం చేసుకునే ప్రయత్నం. తెరాస అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమై, మానసిక సన్నద్ధం కోసం నవంబర్ 26వ తేదీ సాయంత్రం కరీంనగర్ తీగల గుట్టపల్లిలోని ఉత్తర తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. అప్పటికే దీక్షకు సంబంధించి వాతావరణం వేడెక్కడంతో, ఆయనకు పార్టీ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికాయి. మహిళలు ముందుండి వీర తిలకం దిద్దారు. కేసిఆర్ తెలంగాణ భవన్‌లో బస చేయడంతో ప్రభుత్వం కరీంనగర్ పై ప్రత్యేక దృష్టి నిలిపింది. కేసిఆర్ దీక్షను అడ్డు కోవడానికి 144 సెక్షన్ విధించడం, తెలంగాణ భవన్ వద్ద భారీగా పోలీసులు, ఇంటలిజెన్స్ వర్గాలు చేరడంతో కరీంనగర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కేసిఆర్ ఆమరణ దీక్ష చేపడుతారా, పోలీసులు అడ్డుకుంటారా అనే సంశయం యావత్ తెలంగాణ ప్రజల్లో టెన్షన్. 29న ఉదయం దీక్షకు బయలు దేరకుండా హౌజ్ అరెస్టు చేస్తారని.. మార్గ మధ్యలో అదుపు లోకి తీసుకుంటారని, దీక్షాస్థలి సమీపంలో అరెస్టు చేస్తారంటూ పలు ఊహాగానాలు చోటు చేసుకున్నాయి.ఆనాటి అర్ధరాత్రి ఏమి జరగనుందో అని 28వ తేదీ రాత్రి కరీంనగర్‌లో ఉత్కంఠ క్షణక్షణం పెరిగింది. దీక్షను అడ్డుకోవడానికి అన్ని రకాల ప్రయత్నాలు జరిగాయి. ప్రభుత్వం కేసిఆర్ బస చేసిన ఉత్తర తెలంగాణ భవనం వద్ద పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించింది. అర్ధరాత్రి 12 గంటలకు భవన్‌ను పోలీసులు చుట్టు ముట్టారు. పోలీసుల ప్రయత్నాలను ఎదుర్కోవడానికి కార్యకర్తలు, నేతలు కూడా పెద్ద సంఖ్యలో భవన్‌కు చేరుకొని కేసిఆర్ కు అండగా లోపలే ఉండి పోయారు. రాత్రంతా ధూంధాం నిర్వహించారు. కార్యకర్తలు పలుమార్లు పోలీసుల పైకి రాళ్లు రువ్వడంతో ఉద్రిక్తత పెరిగింది.29వ తేదీ ఉదయం తెలంగాణ భవన్‌లోనే మీడియా ప్రతి నిధుల సమావేశం నిర్వహించి ప్రభుత్వ దమనకాండను నిరసించారు. ఉత్తర తెలంగాణ భవన్ నుంచి దీక్షకు సిద్ధ మయ్యారు. తర్వాత ఉదయం 7.30 గంటలకు తెరాస సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయ శంకర్, నాయిని నర్సింహారెడ్డి, కెప్టెన్ లక్ష్మీకాంతరావుతో కలిసి మెదక్ జిల్లా సిద్ధిపేట దగ్గర రంగధాంపల్లిలో ఏర్పాటు చేసిన దీక్షా స్థలికి వాహనంలో బయలు దేరారు. భవన్‌లో కాకుండా మార్గమధ్యలో అరెస్టు చేయాలనే పక్కా వ్యూహంతో పోలీసులు కేసిఆర్ ను వెంబడించారు. కేసిఆర్ కాన్వాయ్ బయలు దేరగానే, కార్తకర్తలు, మీడియా వాహనాలు కాన్వాయ్‌ను అనుసరించకుండా అల్గునూర్ బ్రిడ్జివద్ద నిలిపివేశారు. ఎమ్మెల్యేల వాహనాలను సైతం అనుమతించ లేదు. అత్యంత నాటకీయ పరిణామాల మధ్య అల్గునూరు చౌరస్తా వద్ద వాహనాన్ని నిలిపివేసి కేసిఆర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అరెస్టుకు నిరసనగా అల్గునూరు చౌరస్తాలోని రోడ్డుపై కూర్చొని కేసిఆర్ కొద్దిసేపు ఆందోళన చేశారు. కార్యకర్తలు వాహనాల టైర్లలో గాలి తీసి ముందుకు కదలకుండా చేశారు. అక్కడి నుండి కెసిఆర్‌ను మరో వాహనంలో హుజురాబాద్, వరంగల్ మీదుగా పోలీసులు ఖమ్మం తరలించారు. ఆగ్రహించిన కార్యకర్తలు ఆర్టీసీ బస్సు అద్దాలు ధ్వంసం చేశారు. కేసిఆర్ కు మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్‌కు ఆదేశించడంతో.. ఖమ్మం జైలుకు తరలించగా, జైలులోనే ఆయన ఆమరణ దీక్ష ప్రారంభించారు. అలా తెలంగాణ భగ్గుమంది. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు వేల సంఖ్యలో రోడెక్కారు. జైల్లోనే గులాబీ అధినేత దీక్షతో, ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ నిమ్స్ కు తరలించారు. డాక్టర్లు వద్దంటున్నా నిమ్స్ లో కూడా దీక్ష కొనసాగించిన కేసీఆర్%ా% కేంద్రం దిగి వస్తేనే వెనక్కు తగ్గుతానని స్పష్టం చేశారు. కేసీఆర్ ఆరోగ్యం క్షీణిస్తోందన్న సమాచారంతో%ా% తెలంగాణలో అగ్గి రాజుకుంది. ఉస్మానియా, కాకతీయ, శాతవాహన యునివర్సిటీలలో విద్యార్థుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. పోలీసులు రబ్బరు బుల్లెట్లు వదిలినా.. బాష్పవాయు గోళాలు పేల్చినా విద్యార్థులు వెనకంజ వేయలేదు. డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లు, మేధావులు, రాజకీయ నాయకులు, టీచర్లు, విద్యార్థులు అందరిలో రక్తం వేడెక్కింది. 10 జిల్లాల్లో ఎటు చూసినా జై తెలంగాణ నినాదమే. బంద్ లతో బస్సులు, రైళ్లు, రాక పోకలు స్తంబించాయి. పరిస్థితి చేయి దాటుతుండడంతో.. అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి రోశయ్య అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఉమ్మడి రాష్ట్రానికే కట్టుబడి ఉన్న సీపీఎం మినహా మిగిలిన అన్ని పార్టీలు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించాయి. ఇదే విషయం స్పష్టం చేస్తూ ఢిల్లీకి నివేదిక కూడా ఇచ్చాయి. చివరికి కేసీఆర్ దీక్ష ప్రారంభించిన 12 రోజులకు.. సరిగ్గా డిసెంబర్ 9.. 2009న కేంద్రం దిగి వచ్చి ప్రత్యేక రాష్ట్ర ప్రక్రియ ప్రారంభిస్తున్నట్టు ఆ రోజు అర్ధరాత్రి.. అప్పటి కేంద్ర హోం మంత్రి చిదంబరం ద్వారా ప్రకటింప చేశారు. ఈ ప్రకటనతో యావత్ తెలంగాణ పులకించి పోయింది. ఆందోళన స్థానంలో హర్షాతిరేకాలు చేరాయి. ధర్నాలు, నిరసన స్థానంలో సంబరాలు, విజయో త్సవాలు కనిపించాయి.

అయితే రోజులోనే పూర్తిగా మారి పోయింది. తెలంగాణ ప్రకటనను అడ్డుకునేందుకు.. సీమాంధ్ర ప్రజాప్రతినిధులు రాజీనామాలతో ఒక్కటయ్యారు. సీమాంధ్ర నేతల తీరుతో కేంద్రం కూడా వెనక్కి తగ్గింది. రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను పక్కన పెట్టింది. ఈ ఆలస్యమే తెలంగాణ ఉద్యమ కారుల్లో మరింత ఉద్రేకాన్ని రగిల్చింది. చివరగా అన్ని వర్గాల పోరాటంతో కొంత ఆలస్య మైనా తెలంగాణ వాదుల చిరకాల స్వప్నం సాక్షాత్కరించింది. తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది.

# భారత ప్రజాస్వామ్య చరిత్రలో రాజ్యాంగ తొలి సమావేశం కీలక ఘట్టం

భారత దేశానికి స్వాతంత్ర్యం పొందిన తర్వాత, దేశం శాశ్వతమైన పరిపాలనా వ్యవస్థ కోసం ఒక రాజ్యాంగాన్ని రూపొందించు కోవాల్సిన అవసరం అత్యవసరంగా మారింది. ఈ దిశగా 1946 డిసెంబర్ 9న రాజ్యాంగ సభ తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశం భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఓ కీలక ఘట్టంగా నిలిచింది.రాజ్యాంగ సభ ఏర్పాటుకు నేపథ్యం... కేబినెట్ మిషన్ ప్రణాళిక (1946):బ్రిటన్ ప్రభుత్వం, స్వతంత్ర భారత దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించేందుకు ఒక రాజ్యాంగ సభ ఏర్పాటుకు పథకాన్ని రూపొందించింది. కేబినెట్ మిషన్ ప్రణాళిక ప్రకారం, మొత్తం 389 మంది సభ్యులతో రాజ్యాంగ సభ ఏర్పడింది. సభ సభ్యుల ఎంపిక...సభ సభ్యులను ప్రజల ప్రత్యక్ష ఓటింగ్ ద్వారా కాకుండా, ప్రాంతీయ శాసనసభల ద్వారా ఎన్నుకున్నారు. 296 మంది సభ్యులు బ్రిటిష్ ఇండియా నుంచి, 93 మంది సభ్యులు దేశీయ సంస్థానాల నుంచి ఎంపికయ్యారు. భిన్నత్వానికి ప్రాధాన్యత...భారత రాజ్యాంగ సభ, దేశంలోని అన్ని వర్గాలు, మతాలు, కులాలకు చెందిన ప్రతినిధులను చేర్చింది. ఇది భారత దేశంలోని విభిన్నతను అద్భుతంగా ప్రతిబింబించింది.తొలి సమావేశం, ప్రధానాంశాలు...రాజ్యాంగ సభ మొదటి సమావేశం 1946 డిసెంబర్ 9న, ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ హాల్ (ప్రస్తుత పార్లమెంట్ భవనం సెంట్రల్ హాల్) లో జరిగింది. సచ్చిదానంద సిన్హా సభకు అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య జె.బి.కృపలానీ, డా.రాజేంద్ర ప్రసాద్, సరోజినీ నాయుడు, రాజాజీ, బి.ఆర్.అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య మొదలైన వారు ఈ సభలో సభ్యులు. తొలి సమావేశానికి 207 మంది సభ్యులు హాజరయ్యారు. పాకిస్థాన్ ఏర్పాటుకు సంబంధించిన చర్చల కారణంగా, కొన్ని ప్రాంతాల నుంచి సభ్యులు హాజరు కాలేకపోయారు. తాత్కాలిక, స్థిర అధ్యక్షులు...సభ ప్రారంభ సమావేశానికి సచిదానంద సింహా తాత్కాలిక అధ్యక్షుడిగా నియమించ బడ్డారు. డిసెంబర్ 11న, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రాజ్యాంగ సభకు స్థిర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

రాజ్యాంగ రూపకల్పన కమిటీలు...రాజ్యాంగ రూపకల్పనకు వివిధ కమిటీలు ఏర్పాటు చేశారు. వాటిలో రాజ్యాంగ ముసాయిదా కమిటీ అత్యంత ప్రాధాన్యత కలిగింది. ఈ కమిటీకి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చైర్మన్‌గా నియమించ బడ్డారు.అంబేద్కర్ నాయకత్వంలో కమిటీ రాజ్యాంగానికి రూపకల్పన చేయడంలో కీలక పాత్ర పోషించింది. 1948 ఫిబ్రవరిలో భారత రాజ్యాంగం తొలి ముసాయిదాను బీఎన్ రావు తయారు చేశారు. (బీఎన్ రావు సేవలకు గుర్తింపుగా 1938లో బ్రిటిష్ ప్రభుత్వం ఆయనకు 'సర్' బిరుదును ఇచ్చింది). బీఎన్‌రావు తయారు చేసిన రాజ్యాంగం ముసాయిదాను అధ్యయనం చేసి తుది ప్రతిని రూపొందించేందుకు ముసాయిదా కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి అంబేద్కర్ అధ్యక్షత వహించారు. రాజ్యాంగ రూపకల్పన ప్రక్రియ...రాజ్యాంగంపై 2 సంవత్సరాలు, 11 నెలలు, 18 రోజులు పాటు చర్చలు



జరిగాయి.సభలో 11 సెషన్లు నిర్వహించి, 114 రోజులు రాజ్యాంగ రూపకల్పనకు కేటాయించారు.భిన్న అభిప్రాయాలకు గౌరవం...రాజ్యాంగ రూపకల్పనలో సభ్యుల భిన్న అభిప్రాయాలను సముచితంగా చేర్చారు.సమ్మిళిత భావనను ప్రతిబింబిస్తూ ప్రజాస్వామ్య, సమానత్వ ప్రాథమ్యాలను దృఢంగా ప్రతిష్ఠించారు. రాజ్యాంగ ఆమోదం...రాజ్యాంగ ముసాయిదాను 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ ఆమోదించింది. 1950 జనవరి 26న, ఇది అమల్లోకి వచ్చింది.రాజ్యాంగ సభ ప్రాముఖ్యత...రాజ్యాంగ సభ, భారతదేశ ప్రజాస్వామ్యాన్ని స్థాపించేందుకు ఒక బలమైన పునాదిని అందించింది.వివిధ భాషలు, మతాలు, సంస్కృతులు కలిగిన ప్రజల ఆశయాలను ప్రతిబింబిస్తూ రాజ్యాంగం రూపు దిద్దబడింది.సమాజహితానికి మార్గదర్శకం:రాజ్యాంగం భారత ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం వంటి మూలాధికారాలను అందించింది.భారత రాజ్యాంగ తొలి సమావేశం దేశ స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతిబింబించే గొప్ప ఘట్టం. ఇది భారతదేశ ప్రజల ఆకాంక్షలను, సామూహిక శక్తిని ప్రపంచానికి చాటిచెప్పింది. ఈ చరిత్రాత్మక సమావేశం భారత ప్రజాస్వామ్యానికి మాత్రమే కాక, భారత జాతీయ చైతన్యానికి కూడా చిరస్మరణీయంగా నిలిచింది.

# వార్షిక పరీక్షలో రేవంత్ సర్కార్ సవాళ్ళు



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

2023 చివరన జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఓడించి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రేస్ ప్రభుత్వం 07 డిసెంబర్ 2024న ఏర్పాటు అయ్యింది. గత అసెంబ్లీ ఎన్నికల హామీ పత్రంలో ముఖ్యంగా ఆరు హామీలను ఇస్తూ ప్రజల మద్దత్తుతో కాంగ్రేస్ గెలవడం, చూస్తుండగానే ఏడాది కాలం పూర్తి కావడం జరిగిపోయింది. కాంగ్రేస్ ఇచ్చిన ఆరు ఎన్నికల హామీల్లో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూతలతో పాటు 40 ఇతర హామీలను ఇవ్వడం విన్నాం. ఎన్నికల హామీల్లో ఉచిత సంక్షేమ పథకాల ప్రకటనతో పాటు బిఆర్ఎస్ ఏకపక్ష కుటుంబ పాలనకు విసిగిన ప్రజలు కాంగ్రేస్ వైపుకు చూడడం జరిగిపోయింది. పంచవర్ష పదవీకాలంతో ప్రారంభమైన రేవంత్ తొలి ఏడాది పాలనలో మిశ్రమ స్పందనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పంచవర్ష పదవీకాలంతో ప్రారంభమైన రేవంత్ తొలి ఏడాది పాలనలో మిశ్రమ స్పందనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. హామీలు గంపెడు, ఆర్థిరడక వనరులు పిరికెడు అయిన వేళ హామీలను అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొంచడానికి రేవంత్ సర్కారు నానాతంటాలు పడుతున్నది. తెలంగాణ సర్కారు ఆదాయంలో అధిక మొత్తం వడ్డీలు కట్టడానికి, ఉచిత పథకాలు అమలు చేయడానికి సరి పోవడం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏ ప్రభుత్వమైనా పథకాలు అమలు చేయడానికి ఎలాంటి మంత్రదండాలు లేవు. పంచవర్ష పదవీకాలంతో ప్రారంభమైన రేవంత్ తొలి ఏడాది పాలనలో మిశ్రమ స్పందనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రేవంత్ సర్కారుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ప్రజలు కొంత అసహనాన్ని ప్రదర్శించడం సహజంగానే జరుగుతున్నది. తొలి ఏడాది కాలంలో రూ: 52,118 కోట్ల రుణాలు తీసుకోవడం, బిఆర్ఎస్ ప్రభుత్వ కాలం నాటి రూ: 64,516 కోట్ల రుణాలు/వడ్డీలను చెల్లించడం జరిగింది. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ళలో దాదాపు రూ 7 లక్షల కోట్ల రుణాలు తీసుకురావటంతో నేడు వాటి అసలు, వడ్డీ చెల్లించడానికి ప్రభుత్వం నడ్డి విరుగుతోంది. తెలంగాణ ప్రభుత్వ సగటు నెలసరి ఆదాయం రూ: 18,500 కోట్లు కాగా, రూ: 6,500 కోట్లు ఉద్యోగుల వేతనాలకు, రూ: 6,500 కోట్లు రుణాల చెల్లింపులకు పోగా, రూ: 5,500 కోట్లు మాత్రమే అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు అందుబాటులో ఉండడం ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే అంశంగా తీసుకోవాలి. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 3.96 కోట్ల జనాభాలో 15 – 40 ఏండ్ల లోపు యువత 43.6 శాతం మంది ఉండగా, 10 – 19 ఏండ్ల జనాభా 15.8 శాతం, 20 – 59 ఏండ్ల లోపు జనాభా 59.2 శాతం ఉన్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. తొలి ఏడాది కాలంలో జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఇప్పటి వరకు 11,062 ఉపాధ్యాయ నియామకాలతో కలిపి మొత్తంగా 55,143 ఉద్యోగ నియామకాలను చేపట్టడం ఓ విజయంగా చెప్పట్టడం దేశ చరిత్రలో ఒక రికార్డుగా నిలుస్తున్నది. ఇందులో కొన్ని ఉద్యోగాల నియామక ప్రక్రియలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రారంభించినవే అని కూడా మరిచి పోరాదు. యువ తెలంగాణకు ఊతం ఇచ్చే విధంగా నైపుణ్యాల వికాసం కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, డ్రగ్ ఫ్రీ తెలంగాణ దిశగా అడుగులు వేయడం, సివిల్స్ అభయ హస్తం లాంటి పలు యువతకు ఉద్దేశించిన నిర్ణయాలు తీసుకోవడం సంతోషదాయకం. 'జయ జయ హేతెలంగాణ" పాటను రాష్ట్ర గీతంగా ప్రకటించటంతో హర్షదాయకం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాల వాగ్దానాన్ని ప్రారంభించడం, బస్సులన్నీ మహిళలతో కిక్కిరిసి పోవడం, మగాళ్లు బస్సు ఎక్కాలంటే భయపడడం, ఆటో వర్కర్లు ప్రయాణీకులు లేకపోవటంతో అర్థాకలితో గడపటం చూస్తున్నాం. రూ: 500/–లకు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు అర్హులకు ఉచిత కరెంటు సరఫరా అమలుకు రూ: 1,336 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఈ ఏడాది ఇందిరమ్మ ఇండ్ల పంపిణీకి రూ: 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నారు. తొలి ఏడాది పలు సంక్షేమ పథకాల అమలుకు రూ: 61,194 కోట్లను వెచ్చించడం జరిగింది. ఎన్నికల హామీల్లో ప్రకటించిన రుణమాఫీ ప్రక్రియకు రెండు లక్షల లోపు 25 లక్షల కుటుంబాలకు రూ: 20,617 కోట్లు కేటాయించడం చూసాం. చేయూత పథకంలో భాగంగా ఆరోగ్య ఖర్చులకుగాను రూ 10 లక్షల వరకు పేద కుటుంబాలకు ఉచితంగా అందించడానికి కసరత్తు జరుగుతున్నది. బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో మంజూరైనా మెడికల్ కాలేజీలకు మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకాలు, 213 నూతన అంబులెన్సుల ఏర్పాటు, 16 నర్సింగ్ కళాశాలల ఏర్పాటు, 32 ట్రాన్స్ జెండర్ క్లినిక్‌ల ఏర్పాటుతో పాటు ఇతర అత్యవసరాలను సమకూర్చడానికి దశల వారీగా ప్రణాళికలు అమలు చేస్తున్నారు. మూసీ పునరుద్దరణ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మక చేపట్టి అక్రమ కట్టడాలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడానికి హైడ్రా బుల్డోజర్లు మీసాలు మెలేస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి నెల తొలి పని దినం రోజున వేతనాలు, పెన్షన్లు పొందడం శుభ పరిణామమే. ఒకే ఏడాది అభివృద్ధి, సంక్షేమాల అమలుకు రూ: 57,00 కోట్లు ఖర్చు చేయడం ఒక రికార్డు అని సర్కారు ప్రకటించుకుంటున్నది. రుణ మాఫీతో పాటు రైతు భరోసాకు రూ: 7,625 కోట్లు, రూ: 1,433 కోట్ల రైతు భీమా, రూ: 95 కోట్ల పంట భీమా, రూ: 10,444 కోట్ల వ్యవసాయానికి ఉచిత కరెంటు, రూ: 10,547 కోట్లతో పంట కొనుగోలు, సన్నాలకు బోనస్ ప్రకటనలు అమలు చేయడం జరుగుతున్నది. నవంబర్ 2024 వరకు బిసి, ఎస్‌సి, ఎస్టీల సంక్షేమానికి రూ: 9,888 కోట్లు ఖర్చు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్య తెలంగాణ యువతను నిర్మించడానికి 65 ఐటిఐలను ఏటిసిలుగా అప్‌గ్రేడ్ చేయడం ముదావహం. కాంగ్రేస్ ఇచ్చిన మరో ముఖ్యమైన ఎన్నికల హామీ రైతు బంధు పథకం ఇంకా బాలారిష్టాలు దాటనే లేదు. ఎకరాకు రూ: 10,000/– నుంచి రూ: 15,000/–లకు పెంచుతూ వాగ్దానం చేసినప్పటికీ నేటికీ అమలు పరచడంలో సఫలం కాలేదు, జనవరి 2025లో అమలు చేస్తామనడం, అందులో కౌలుదారులకు కూడా మేలు చేస్తామనటం ఇంకా అమలు కావలసి ఉంది. వికారాబాదు జిల్లాలోని లగచర్ల ప్రాంతంలో ఫార్మా యూనిట్ల ఏర్పాటుకు భూసేకరణ సమయంలో ఉద్యోగులపై ప్రజలు దాడి చేయడం, చివరకు రేవంత్ భేషజాలకు పోకుండా ఇతర పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధులు కల్పిస్తామని ప్రకటించడం సహేతుకంగా, సందర్భోచితంగా ఉన్నది. ఇందిరమ్మ మహిళాశక్తి పథకంలో 1 లక్ష కోట్ల రుణాలతో ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయనున్నారు. గత కొన్ని రోజులుగా ప్రైవేట్ విద్యా సంస్థలు ఫీజుల రియింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలంటూ ఆందోళనలు చేపట్టడం, దీనితో విద్యా ప్రమాణాలు దిగజారడం, సిబ్బందికి వేతనాలు సకాలంలో చెల్లించక పోవడం బాధాకరం. గత ఏడాది కాలంగా రేవంత్ సర్కారు హామీల అమలు, నూతన పథకాల రూపకల్పన చేసుకుంటూ ప్రగతిని పరుగులు పెట్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నా సామాన్య ప్రజలు మాత్రం సంక్షేమాల అమలు ఇంకెప్పుడు అంటూ ఎదురుచూడడం కనిపిస్తున్నది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అపారమైన అప్పులు/వడ్డీల చెల్లింపులు, సంక్షేమ పథకాల అమలు నిధులు, వేతనాల చెల్లింపులు లాంటి ప్రతిబంధకాల నడుమ సమతుల్యత పాటిస్తూ ముందుకు సాగడం కొంత కష్టంగానే కనిపిస్తున్నది. రానున్న రోజుల్లో హామీల అమలుకు పట్టం కట్టాలని, సమాంతరంగా అభివృద్ధికి నిధులు కేటాయించాలని నిపుణులు రేవంతన్నకు సూచిస్తున్నారు.

RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

News from the Unreached AMS NEWS

www.ashishmediaservices.blogspot.com

Contant No. : 7075458621

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 25 || సంచిక :266 || హైదరాబాద్ || సోమవారం, డిసెంబర్ 09, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

## ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు

తేదీ. 9.12.2024 కార్యక్రమాలు
ముఖ్యమంత్రి చే తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ - 5.00 PM - సచివాలయంలో.
బహిరంగ సభ గౌరవ ముఖ్యమంత్రి - 5.00 PM - 5.45 PM సచివాలయంలో
డ్రోన్ షో - 5.45 PM - 6.00 PM.
బాణసంచా - 6.05 PM - 6.20 PM
గౌరవ ముఖ్యమంత్రి - కల్చరల్ వేదికలో థమన్ మ్యూజికల్ నైట్ వద్దకు చేరుకుంటారు - 6.10 PM

ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల సందర్భంగా తేదీ. 9.12.2024 నా జరిగే సాంస్కృతిక కార్యక్రమాలు

( వేదిక : నెక్లెస్ రోడ్, HMDA గ్రౌండ్స్, ఉచిత ప్రవేశం అందరికీ)
1.సాంస్కృతిక కార్యక్రమాలు - మూడు వేదికలు (5 - 9 PM ) నెక్లెస్ రోడ్.
సంగీత కచేరీ - శ్రీ ఎస్ తమన్ - 7.00 PM - 8.30 PM - HMDA గ్రౌండ్స్ ఇమాక్స్.

సాంస్కృతిక కార్యక్రమాలు - 5.00 PM - 9.00 PM

ఫుడ్ స్టాల్స్, హ్యాండీక్రాఫ్ట్ స్టాల్స్, కల్చరల్ స్టాల్స్ - ఉదయం - రాత్రి వరకు.

2.సాంస్కృతిక కార్యక్రమాల వివరాలు :
TSS కళాకారులు - వద్దే శంకర్ పాటలు - 5.00 PM -6.00 PM - వేదిక రాజీవ్ విగ్రహం
ఒడిస్సీ - సుదీప్త పాండా అండ్ టీమ్ -6.00 PM - 7.00 PM - వేదిక - రాజీవ్ విగ్రహం
ఫ్యూజన్ - అర్జా వర్షిణి అండ్ టీమ్ - 7.00 PM - 7.45 PM - వేదిక - రాజీవ్ విగ్రహం
మాజిక్ - జనార్ధన్ కేసమోని - 7.45 - 8.30 PM - వేదిక - రాజీవ్ విగ్రహం



ట్యాంక్ బండ్ వద్ద ప్రజా పాలన ప్రజా విజయోత్సవ వేడుకలలో భాగంగా ఎయిర్ షో ను తిలకిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# ఎవరిది తుగ్లక్ పాలన?

- పదేండ్లు సచివాలయానికి రాని మీదా? ప్రజలతో మమేకమవుతున్న మాదా?
- మీడియా సమావేశంలో బీఆర్ ఎస్‌ను ఏకిపడేసిన మంత్రి పొంగులేటి



హైదరాబాద్, డిసెంబర్08వుదయం (ప్రతినిధి): రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన ప్రతిపక్షం బీఆర్ ఎస్ పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తమది తుగ్లక్ పాలన అంటూ విమర్శించిన బీఆర్ ఎస్ నేతలపై ఆయన విరుచుకుపడ్డారు. ఆదివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ... పోలీసులను పార్టీ కార్యకర్తలుగా వాడుకోవడం, ప్రతిపక్షాల ఫోన్లు టాప్ చేయించడం, డబ్బు మూటలు పట్టుకొచ్చిన వారిని తప్ప ఎవరినీ కలవకపోవడం, ప్రజలు నోరు తెరవకుండా ధర్నా చౌక్ లను ఎత్తేయడం, ఎమ్మెల్యేలను మంత్రులను కలవకపోవడం భారత రాజ్యాంగం ప్రకారం సంక్రమించిన స్వేచ్ఛను హరించి వేశారు. ప్రశ్నించిన ప్రతివాడికి పార్టీనుంచి పోలీసులనుంచి బెదిరింపులు చేసినవారిది, తుగ్లక్ పాలననా ? సచివాలయం నుండి ప్రజాపాలన నిర్వహిస్తూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్న ప్రభుత్వానిది తుగ్లక్ పాలననా ? అని సూటిగా ప్రశ్నించారు. ఎర్రవెల్లిని రాజధానిగా చేసుకుని, ఫాంహౌస్ ను సెక్రటేరియట్ చేసుకుని ఎవరి మాటా వినకుండా ఒక రాష్ట్రాన్ని తన ఇష్టం వచ్చినట్లు పాలించిన వారిది తుగ్లక్ పాలనా కాదా? మోడ్రన్ తుగ్లక్ మాత్రం ప్రజాస్వామ్య భారతదేశంలో ఈ శతాబ్దానికి కేసిఆర్ ఒక్కడేనంటూ ఎద్దేవా చేశారు.

తుగ్లక్ అంటే ఎవరో మన తరాలకు తెలియదు...

తుగ్లక్ అంటే ఇట్లా ఉంటాడని ఒక పెద్దాయన పదేళ్ళపాటు ప్రజలకు సినిమా వేసి మరీ చూపించారు.

పదేండ్లు ప్రజల నెత్తిన టోపీ పెట్టిన అసలు సిసలు తుగ్లక్ మహారాజ్... కేసిఆర్... ఆ టైటిల్ కు ఇప్పుడే కాదు మరో 50 ఏండ్ల వరకు కూడా ఎవరూ పోటీకి రారు.

చార్జ్ షీట్ పై స్పందిస్తూ, బీఆర్ఎస్ పదేండ్ల పాలనపై ఏడాది క్రితమే తెలంగాణ ప్రజానీకం వారికి డిస్ చార్జ్ షీట్ ఇచ్చింది. మాజీ మంత్రివర్యులు హరీష్ రావు గారికి ఇంకా కూడా జ్ఞానోదయం కాకపోవడం విచారకరం. వారి వాలకం దొంగే దొంగ అన్నట్లుగా ఉంది. పదెండ్ల పాలనలో వందేండ్లకు సరిపడా దోపిడీ చేసినవారే ఇవాళ చార్జ్ షీట్ అంటున్నారు.

రెవెన్యూలో ఏడాది ప్రగతి

ఈ ఏడాది కాలంలో రెవెన్యూ శాఖకు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పలు నిర్ణయాలు తీసుకొని రెవెన్యూ సేవలను సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాం. రెవెన్యూ విభాగంలో గణనీయమైన ప్రగతిని సాధించాం.ఒక వైపు ధరణి పోర్టల్ ప్రక్షాళనకు అవసరమైన చర్యలు చేపడుతూనే మరోవైపు ధరణికి సంబంధించి గత ప్రభుత్వంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకున్నాం. ఇంకోవైపు కొత్త రెవెన్యూ చట్ట రూపకల్పనకు శ్రీకారం చుట్టి కొలిక్కి తీసుకువచ్చాం. వచ్చే శాసనసభ సమావేశాల్లో కొత్త రెవెన్యూ చట్టం బిల్లును ప్రవేశపెట్టబోతున్నాం.

అలాగే టెర్రాసిస్ అనే విదేశీ సంస్థ నుంచి ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను తప్పించి కేంద్ర ప్రభుత్వానికి చెందిన స్వదేశీ సంస్థ ఎన్ ఐ సి కి అప్పగిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నాం.

ధరణితో అన్నీ సమస్యలే..

ధరణి పోర్టల్ కారణంగా తెలంగాణ ప్రజలు ముఖ్యంగా వ్యవసాయదారులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు. తరతరాలుగా తమ యజమాన్యంలో ఉన్న భూములపై సర్వ హక్కులు కోల్పోయారు. భూముల వివరాలను ధరణి పోర్టల్ లో నమోదు చేసే నమయంలో జరిగిన లోపాలు, అక్రమాలు, అవకతవకల వల్ల లక్షలాది మంది రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. రైతులు తమ భూములను అమ్ముకోవడానికి గాని, ఆ భూములపై బ్యాంకుల నుంచి రుణాలు పొందడానికి గాని రైతుల పడ్డ కష్టాలు వర్ణణాతీతం.

కాంగ్రెస్ ప్రజా పాలనలో . ఈ పరిస్థితుల్లో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సామాన్యులకు రెవెన్యూ సేవలు అందేలా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నాం. ముఖ్యంగా ధరణి సమస్యలపై సమీక్షించి వాటి పరిష్కారానికి మార్గాలను చూపించేందుకు భూ నిపుణులతో కమిటీ ఏర్పాటు చేశాం. ధరణి సమస్యలను పరిష్కరించేందుకు కేంద్రీకృతమై ఉన్న అధికారాలను వికేంద్రీకరించి, మండల స్థాయిలో తహశీల్దార్‌కు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓలకు, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్లకు సమస్యలను పరిష్కరించే అధికారాన్ని అప్పగించాం. ఒక్కప్పుడు ధరణీలో ఏ ఎంట్రీ మారినా ఎందుకు మారిందో తెలుసుకోవడానికి ధరణీ వెబ్‌సైట్‌లో కానీ, కాగితాల పైనా కానీ ఎలాంటి ఆధారం ఉండేది కాదు.కానీ, ఇప్పుడు ఈ విధానాన్ని మార్చి ధరఖాస్తు వచ్చినప్పటి నుండి సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రతిదాన్ని కంప్యూటర్‌లో ఉంచి ఎవరైనా, ఎప్పుడైనా చూసుకునేలా చేశాం.అప్పటి ప్రభుత్వంలో ఏ కారణం చెప్పకుండానే దరఖాస్తులను తిరస్కరించే వారు. కానీ ఇప్పుడు దరఖాస్తు తిరస్కరించాల్సి వస్తే ధరఖాస్తు దారునికి తిరస్కరణకు గల కారణాలు వివరిస్తూ ప్రతి ధరఖాస్తుపై నివేదికను తప్పనిసరి చేశాం. ధరణి దరఖాస్తుల పరిష్కారం

ధరణి సమస్యల పరిష్కారానికి 2024 మార్చి 1 నుంచి 15 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాం.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి 2.46 లక్షల దరఖాస్తుల్లో పెండింగ్ లో ఉండగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 1.38 లక్షల దరఖాస్తులను పరిష్కరించడం జరిగింది.ఈ ప్రభుత్వంలో ధరణి సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే విశ్వాసం ప్రజలలో ఏర్పడడంతో దరఖాస్తుల సంఖ్య పెరుగుతోంది. కొత్తగా 3.16 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారు.

## అసెంబ్లీ సమావేశాలపై

- శాసనమండలి చైర్మెన్, శాసనసభ స్పీకర్ భేటీ
- సభ సజావుగా జరిగేలా చర్యలు చేపట్టండి
- సీఎస్, డీజీపీలకు ఆదేశాలు





హైదరాబాద్, డిసెంబర్08వుదయం (ప్రతినిధి): సోమవారం నుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ అధికారులతో ఆదివారం శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతికుమారి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ (ఫైనాన్స్) -రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్, సాధారణ పరిపాలనాశాఖ సెక్రటరీ రఘునందన్ రావు, హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ- రవి గుప్తా, రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. .గత సమావేశాలు సజావుగా జరగడానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, శాసనసభ అధికారులు, సిబ్బంది అందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ సమావేశాల హుందాతనాన్ని, ఔన్నత్యాన్ని కాపాడుకుంటూ ప్రతి అంశంపై సమగ్రంగా చర్చించాలని కోరారు. గతంలో లాగానే ఈ సమావేశాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సభ్యులు అడిగిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని సూచించారు. గత సమావేశాలకు సంబంధించిన ప్రశ్నలకు పెండింగులో ఉన్న జవాబులను వెంటనే పంపించాలని కోరారు. సభ్యులు ప్రస్తావించిన అన్ని అంశాలకు సంబంధించిన సరైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు సభకు, గౌరవ సభ్యులకు అందించాలని ఆదేశించారు. సభకు సమర్పించే సమాధాన పత్రాలను ముందుగానే పంపినట్లయితే వాటిని సభ్యులు చదువుకొని సభలో మాట్లాడడానికి, చర్చించడానికి అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. సమాచారాన్ని తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ బాషలలో ముద్రించి ముందస్తుగా సభ్యులకు అందించితే వారు సన్నద్ధం కావడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. శాఖకు సంబంధించిన చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ మంత్రులకు, సభ్యులకు తగిన సమాచారం అందిస్తూ సహకరించాలని సూచించారు. సమావేశాలు జరిగినన్ని రోజులు ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు అందుబాటులో ఉండాలి. ప్రతి శాఖ తరుపున ఒక నోడల్ అధికారిని నియమించాలి.శాసనసభ, శాసనమండలి సమావేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరగడానికి పోలీసు శాఖ తరుపున చర్యలు తీసుకోవాలి.సభ లోపలితో పాటుగా, పరిసరాలలో కూడా శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే చర్చలు బాగా జరుగుతాయి. సభ్యులుసమయానికి సజావుగా శాసనసభకు చేరుకోవడానికి రహదారులపై అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ... సమావేశాలను విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని కోరారు. జిల్లాల పర్యటనలో ప్రోటోకాల్ విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి, ఉల్లంఘన జరుగుతుంది.ప్రోటోకాల్ విషయంలో వివాదాలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలి. శాసనమండలి పరిసరాలలో చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు ఆస్కారం లేకుండా చూడాల్సిన బాధ్యత పోలీసు శాఖది.పొరపాట్లు జరగకుండా , సభ సజావుగా జరిగే విధంగా సహకరించాలి.శాసన మండలి సమావేశాలు జరిగే సమయంలో అధికారులు తప్పక హాజరవ్వాలి. సమన్వయంతో రెండు సభలను సజావుగా నడిచేలా చూడాలని ఆదేశించారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... సభ సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామన్నారు. ప్రోటోకాల్ ఉల్లంఘన సంఘటనలపై ప్రభుత్వ అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పాదయాత్ర సాగిస్తున్న రైతులపై బాష్పవాయు ప్రయోగం

### కొందరు రైతులకు గాయాలు

హర్యానా డిసెంబర్ 8 : ఢిల్లీకి పాదయాత్ర సాగిస్తున్న నిరసనకారులైన రైతులు తమలో కొందరికి బాష్పవాయు గోళాల వల్ల గాయాలు తగలడంతో తమ యాత్రను ఆదివారం నిలుపుదల చేశారు. పంజాబ్‌తో తమ రాష్ట్రం సరిహద్దులో శంభువద్ద మోహరించిన హర్యానా భద్రత సిబ్బంది బాష్పవాయు గోళాలు ప్రయోగించడంతో కొందరు రైతులు గాయపడిన దృష్ట్యా నిరసనకారులు తమ యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు.కనీసం ఎనిమిది మంది రైతులు గాయపడ్డారని, వారిలో ఒకరిని చండీగఢ్‌లోని పిజి వైద్య విద్య, పరిశోధన సంస్థ (పిజిఐఎంఇఆర్)కు హుటాహుటిని తరలించారని పంజాబ్‌కు చెందిన రైతు నాయకుడు శర్వన్ సింగ్ పాంధెర్ వెల్లడించారు. "జాతా' (101 మంది రైతుల బృందం)ను వెనుకకు పిలిపించాం' అని పాంధెర్ శంభులో విలేకరులతో చెప్పారు. తమ ఫోరాలు సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర), కిసాన్ మజ్దూర్ మోర్చా సమావేశం అనంతరం రైతులు తమ తదుపరి కార్యాచరణను నిర్ణయిస్తారు' అని పాంధెర్ తెలిపారు.రైతుల శంభు నిరసన ప్రదేశం నుంచి తమ పాదయాత్రను జాతా ఆదివారం మధ్యాహ్నం తిరిగి ప్రారంభించింది. కానీ, హర్యానా భద్రత సిబ్బంది ఏర్పాటు చేసిన బహుళ అంచెల బారికేడ్ల వల్ల వారి పాదయాత్ర నిలచిపోయింది. నిరసనకారులైన రైతులు బారికేడ్ల వద్దకు చేరుకోగానే వారిపై బాష్పవాయు గోళాలు ప్రయోగించారు, వారిని చెదరగొట్టేందుకు నీటి జెట్లు ఉపయోగించారు. దేశ రాజధాని అధికార యంత్రాంగం నుంచి అనుమతి పొందిన తరువాతే రైతుల సంఘాలు ఢిల్లీ వరకు పాదయాత్ర సాగించగలవని అంబాలా పోలీసులు అంతకుముందు స్పష్టం చేశారు.

# 300 వారాలు పూర్తి చేసుకున్న అమ్మ ఒడి ఎన్జీఓ అన్నదాత ప్రాజెక్ట్ దాతలకు ధన్యవాదాలు తెలిసిన నిర్వహుకులు




బెల్లంపల్లి, డిసెంబరు08 (వుదయం ప్రతినిధి) అమ్మ ఒడి ఎన్జిఒ అన్నదాత ప్రాజెక్ట్, టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో 05-05 2020 ప్రారంభమైన అన్నదానం అప్పటి నుంచి నేటి వరకు నిర్విరామంగా బెల్లంపల్లి పట్టణంలో ఆకలితో ఆలమటించే ఎందరో నిరుపేదలకు, అభాగ్యులకు దాతల సహకారంతో 300 వరాలు పూర్తిచేసుకోవడం అనందంగా ఉందని ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్, మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ అన్నారు. మూడు వందల వారాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి అన్నదానానికి సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆదివారం పేరుచెప్పుకోని గుప్తా దాత సహకారంతో యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు,బాటసారులకు, సుమారు 200 మందికి ఆహారం పంపిణీ చేసి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు ఎస్ కె అబ్బాస్, ఎస్ కె షేఫీ, యం డి ఆన్వర్, ఎస్ కె అఫీజ్, ఎస్ కె రఫీఅమ్మ ఒడి సభ్యులు హనువమాండ్ల సువర్ణ,అమూల్య,గన్నేవరం తిరుమల చారి, రంగ సురేష్, మేదరి రవి, సిద్దమల్ల రఘు,మేడిపల్లి రమేష్,యం డి యుసుఫ్ పాల్గొన్నారు.

# పాఠశాలల్లో సౌకర్యాలు అన్ని ఉంటే గేట్లకు తాళాలు ఎందుకు...

## ఇదీ కాంగ్రెస్ ప్రభుత్వం నయవంచన... రాక్షస పాలన...
## జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్




కోరుట్ల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) భారత రాష్ట్ర సమితి పార్టీ గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నుండి సేకరించిన సమస్యల గుర్చి జగిత్యాల జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా అవే మాట్లాడుతూ పాఠశాలల్లో సౌకర్యాలు అన్నీ ఉంటే గేట్లకు తాళాలు వేసే పరిస్థితి ఎందుకు వస్తుందని మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత ప్రశ్నించారు ఆదివారం తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గురుకుల బాట కార్యక్రమంలో విద్యార్థుల భవిష్యత్తును చూస్తుంటే అందకారమే కనబడుతుందన్నారు గురుకుల పాఠశాలల్లో మౌళిక వసతులైన పరిశుభ్రత కొరవడిందని నాణ్యత లేని ఆహారం అందిస్తున్నారని దాంతో విద్యార్థులు ఆస్పత్రులపాలవుతున్నారు గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని పాఠశాలకు వెళ్తే గేట్లకు తాళాలు వేసి మమ్ములను లోనికి రానీయలేదన్నారు ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన కాదని రాక్షస పాలన అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రైతులకు విద్యార్థులకు రక్షణ లేదన్నారు ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే బీఆర్ఎస్ నాయకులను అరెస్టులు చేస్తున్నారన్నారు పోలీసులు కాంగ్రెస్ నాయకులకు రక్షణగా నిలుస్తున్నారన్నారు రాష్ట్రంలో ఏం అభివృద్ధి జరిగిందని విజయోత్సవాలు జరుపుకుంటున్నారన్నారు గురుకుల పాఠశాలల్లో 50 మంది విద్యార్థులు చనిపోయారన్నారు సిరిసిల్లలో నేతన్నల ఆత్మహత్యలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు గత ఎన్నికల హాయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు చేయలేదని ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు ఉచిత బస్సులు వద్దంటే మానేస్తామని ఓ మంత్రి మాట్లాడటం సరికాదన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక్షస పాలనగా కనిపిస్తుందన్నారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్లో ఉన్న అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ను సందర్శించి దానిలో ఉన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళడంతో విద్యార్థులను అక్కడి నుంచి సౌకర్యాలు ఉన్న మల్యాల ప్రాంతానికి తరలించారన్నారు ఈకార్యక్రమంలో టీఆర్ఎస్వి నాయకులు జక్కుల వెంకటేష్ మంతెన మధు రాజేష్ వెంకటేష్ శ్యామ్ నాగేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు

# డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ...

## ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



కోరుట్ల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని 100 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు మంజూరు హామీ ఇచ్చినట్లు జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జగిత్యాల పట్టణ 41 వ వార్డు లో పది లక్షల తో డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆదివారం భూమి పూజ చేసిన జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం స్థానిక కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్ ఏ ఈ శరత్ వార్డు నాయకులు నారాయణ పెద్దిరెడ్డి రాజు మల్లేష్ రమేష్ మనోహర్ గంగారం దేవయ్య మర్రిపల్లి శ్రీనివాస్ కౌన్సిలర్ లు పిట్ట ధర్మరాజు పంబాల రాంకుమార్ చుక్క నవీన్ బొట్ల జగదీష్ నాయకులు దుమాల రాజకుమార్ డిష్ జగన్ గిరి పవన్ వెంకన్న వార్డు ప్రజలు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వల్లి దేవసేన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణోత్సవం.

**వేద పండితులు శ్రీధరాచార్యుల ఆధ్వర్యంలో.**
**నర్సంపేట పట్టణంలోని ద్వారక పేట శ్రీ వేణుగోపాల వెంకటేశ్వర దేవస్థానంలో నిర్వహణ.**



... షష్ఠి శనివారం దివి 7.12-2024 రోజున "శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి" పర్వదినం పురస్కరించుకుని నర్సంపేట పట్టణము ద్వారకపేట లోని ద్వారక శ్రీ వేణుగోపాల - వేంకటేశ్వర దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 5 గం. లకి సుప్రభాత సేవా, ఉదయం 6 గం.ల నుండి నిత్యారాధన, నిత్యార్చనలు నిర్వహించినారు. అనంతరం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా ముందుగా ఉదయం 10 గం.లకి గణపతి పూజా, కార్యక్రమాన్ని ముదుట పెట్టి పుణ్యాహవాచనము, రుద్రాభిశేఖము, త్రి బిళ్వార్చన కార్యక్రమం నిర్వహించి తదనంతరం సామూహిక శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కరావలంభ స్త్రోత్ర పఠనం చేసి తదనంతరం సమస్త లోక సంరక్షణ కొరకై వల్లి- దేవసేన సమేత "శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా వేద పండితుల శ్రీధర్ ఆచార్యులు నిర్వహించినారు. వారు మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం ప్రజల ఆరోగ్యం సుఖశాంతుల తో బాగుండాలని శ్రీ శ్రీ వల్లి దేవసేన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర కళ్యాణం ని నిర్వహించారు. ఈ కళ్యాణం లో అతిరథ మహారాజులు ఎందరో స్వయంగా కళ్యాణంలో పాల్గొని కళ్యాణ వీక్షించి ఆనంద పరుశులైనారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ, అన్న ప్రసాద వితరణ తో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ గంధం నరేందర్ సుష్మ దంపతులు, నర్సంపేట మాజీ సర్పంచ్ నల్ల మనోహర్ రెడ్డి దంపతులు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ కుమార్ కిరణ్మై గుప్తా దంపతులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించి ఆర్థిక సాయం చేసిన కల్లూరి రామచంద్రారెడ్డి .



యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 8 వుదయం ప్రతినిధి : రాజపేట మండల కేంద్రానికి చెందిన పెద్దోళ్ల సమ్మయ్య సుమలతల కుమార్తె కల్పన ఉపేందర్ నూతన దంపతులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి ఆశీర్వదించి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎర్రగోకుల జస్వంత్, రాజాపేట మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్ తదితరులున్నారు

# రూ. 6 లక్షల ఎల్ఓసి చెక్కు అందజేత.



యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 8 వుదయం ప్రతినిధి : రాజపేట మండలం బొందుగుల గ్రామం చెందిన బొమ్మ నాగమణి అనారోగ్యం కారణంగా నిమ్స్ ఆస్పత్రిలో చేరగా ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న నాగమణికి వైద్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి ద్వారా 6,00,000 విలువైన చెక్కును మంజూరు చేసి అందజేశారు. ఆదివారం అట్టి చెక్కును నాగమణి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బొందుగుల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాల్దే శ్రీకాంత్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజు గౌడ్, మాలోతు విటల్ నాయక్, రేగు సిద్ధులు, ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్, బల్లయాదేశ్, గౌటి లక్ష్మణ్, అంకతి బాలయ్య, రాంజీ, నర్సిటట్టి కనకయ్య, మేడిశెట్టి సురేష్, రేణిగుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్, నాగపురి భాస్కర్ తదితరులు ఉన్నారు.

# గాదరి కిషోర్ కుమార్ ని కలిసిన కల్లూరి నాగరాజు గౌడ్



తుంగతుర్తి/ శాలిగౌరారం, డిసెంబర్ 8, (వుదయం ప్రతినిధి): తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ను శాలిగౌరారం మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు కల్లూరి నాగరాజు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కిషోర్ కుమార్ పార్టీ కార్యకలాపాలపై యూత్ అధ్యక్షునితో చర్చించారు.రాబోయే రోజుల్లో పార్టీ తీసుకునే నిర్ణయాలపై యూత్ నాయకులు పనిచేయవలసి ఉంటుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులపై చేస్తున్న ఆరోపణలు, అక్రమ అరెస్టుల గురించి చర్చించారు. అనంతరం నాగరాజు గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం పోయిందని, బిఆర్ఎస్ పార్టీ పునర్ వైభవానికి కృషి చేస్తానని, మండల యూత్ అధ్యక్షునిగ అది నా బాధ్యతని అన్నారు.

# లెమన్స్ ఇవాంజిలికల్ ఫెలోషిప్ చర్చ్ లా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



కరీంనగర్ 08(వుదయం ప్రతినిధి): కరీంనగర్ రేకుర్తి లోని లెమన్స్ ఇవాంజిలికల్ ఫెలోషిప్ చర్చ్ లా ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లల మరియు మహిళలు, పురుషులు పాటలు, నృత్యాలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో మహిళలు, పురుషులు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ రాజ్యాధికార సమితి

**మంచిర్యాల్ జిల్లా కన్వీనర్ గా వడ్డేపల్లి మనోహర్ నియామకం**



బెల్లంపల్లి, డిసెంబరు08 (వుదయం ప్రతినిధి) సిసిసి ప్రెస్ క్లబ్ నస్పూర్ లో బీసీ రాజ్యాధికార సమితి సమావేశంలో... బీసీ రాజ్యాధికార సమితి మంచిర్యాల జిల్లా కన్వీనర్ గా వడ్డేపల్లి మనోహర్ ను బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు దాసు సురేష్ నియామక జారీ చేయడం జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్ మాట్లాడుతూ బీసీలు సంఘటితంగా హక్కుల సాధన కోసం, రాజ్యాధికారం దిశగా బీసీ ప్రజల లక్ష్యంగా పనిచేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి మనోహర్ మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకముతో జిల్లా కన్వీనర్ గా అవకాశం కల్పించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేస్తు రానున్న రోజుల్లో సంఘ నిర్మాణాన్ని చేస్తూ,బీసీ డిమాండ్ల సాధనే లక్ష్యంగా మంచిర్యాల జిల్లాలో బీసీ ఉద్యమాన్ని గ్రామ గ్రామాన బలోపేతం చేయడం కోసము అహర్నిశలు శ్రమిస్తానని, ఈ ఎంపికకు కారణమైన మంచిర్యాల జిల్లా బీసీ మేధావి వర్గానికి ఉద్యమకారులందరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సింగరేణి బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు పెట్టం లక్ష్మణ్, రంగు రాజేశం, జన్నారం బీసీ నాయకులు ఆడెపు లక్ష్మీనారాయణ.. తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహా సభలను జయప్రదం చేయండి

## సిపిఎం మండల కార్యదర్శి - పోతరాజు జహంగీర్




యాదాద్రి భువనగిరి/ తుర్కపల్లి డిసెంబర్08(వుదయం ప్రతినిధి): చౌటుప్పల్ పట్టణంలో ఈ నెల 15వ తేదీన జరుగుచున్న యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం పార్టీ మూడవ జిల్లా మహాసభ గోడపత్రికను ఆదివారం రోజున తుర్కపల్లి మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయం ముందు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా గత మూడు సంవత్సరాలు చేసిన ఉద్యమాలు భవిష్యత్తు కర్తవ్యాలు సమీక్ష చేసుకొని రాబోయే కాలంలో రైతాంగం కూలీలు కార్మికులు, పక్షాన బలమైన ఉద్యమాలు పోరాటాలు నిర్వాహనకు కార్యాచరణ రూపొందించబోతున్నామని వారు అన్నారు.

గత పది సంవత్సరాల బిజెపి పరిపాలనలో దేశంలో అనేక దౌర్జన్యాలు సృష్టించిందని దేశ ప్రజలతో స్వేచ్ఛ స్వతంత్రాలు లౌకిక విధానం ఫెడరల్ స్ఫూర్తిని నింపిన భారత రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని బలవంతంగా రుద్దాలనే ప్రయత్నం బిజెపి దాని అనుబంధ సంస్థలు ప్రాకులాడుతున్నాయని దేశ సంపాదనను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ప్రయత్నిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందని మరోవైపు నిత్యవసర వస్తువుల ధరలు పెంచి సామాన్య ప్రజల జీవితాల బతుకులతో ఆటలాడుతుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తలారి మాతయ్య, గడ్డమీది నరసింహ ,ఆవుల కలమ్మ, కోట నాగరాజు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

# రాజపేట మండలంలోని సమస్యలన్నీ పరిష్కరిస్తానన్న బీర్లకు సన్మానం.



యాదాద్రి భువనగిరి/రాజపేట డిసెంబర్ 8 వుదయం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన 10 సంవత్సరాల కాలంలో జరగని అభివృద్ధి కేవలం ఒక సంవత్సరంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో జరగడంతోపాటు రాజపేట మండలాన్ని ఆదర్శ మండలం గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు చెబుతూ ఆదివారం రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. యాదగిరిగుట్టలో కాంగ్రెస్ పాలన పూర్తి ఏడాది గడిచిన సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రాజపేట మండలంకు పాలెం గండి ద్వారా గొలుసు కట్టు చెరువులను రెండు నెలల్లో పూర్తి చేయనున్నట్లు, బీజీల నిర్మాణాలు, బీటీ రోడ్ల నిర్మాణాలు త్వరలోనే చేపట్టనున్నట్లు మండలంలోని అన్ని శాశ్వత సమస్యల పరిష్కారాలు చేపట్టనున్నట్లు హామీ ఇవ్వడంతో ప్రజల పక్షాన కృతజ్ఞతలు చెబుతూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో బొందుగుల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాల్దే శ్రీకాంత్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజు గౌడ్, మాలోతు విటల్ నాయక్, రేగు సిద్ధులు, ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల యాదేశ్,యువజన విభాగం మండల శాఖ అధ్యక్షులు బల్ల మహేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గౌటె లక్ష్మణ్, మాజీ సర్పంచి అంకతి బాలయ్య, ఎస్టీ సెల్ జిల్లా విభాగమ అధ్యక్షులు రాంజీ నాయక్, నర్సిటట్టి కనకయ్య, మేడిశెట్టి సురేష్, రేణిగుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్, నాగపురి భాస్కర్ తదితరులు ఉన్నారు.

# వుదయం ఎఫెక్ట్...
# తో.. కాలేజీని పరిశీలించిన కలెక్టర్డి



కలెక్టర్ సందర్శించిన దృశ్యం

పినపాక నియోజకవర్గం డిసెంబర్08(వుదయం ప్రతినిధి): ప్రభుత్వ భవనం ...శిథిలావస్థలో సామాగ్రి అంటూ వుదయం పత్రికలు కథనం ప్రచురితం అయిన నేపథ్యంలో స్పందించిన జిల్లా కలెక్టర్ శనివారం సంబంధిత కాలేజీని సందర్శించి అక్కడ అధికారుల తో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం అభివృద్ధి కొరకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి నందున 10వ తరగతి వరకు చదివి పై చదువులు చదవడానికి ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల కొరకు అనేక వసతి సౌకర్యాలతో మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం త్వరలో చేపట్టడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కృష్ణ సాగర్ లోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం కొరకు పరిశీలించినట్లు తెలిపారు. అనంతరం ఆయన గిరిజన విద్యార్థులు పదో తరగతి వరకు చదివి ఇంటర్ చదవకుండా పాలిటెక్నిక్ కోర్సు చేయడానికి సరియైన పాలిటెక్నిక్ మన జిల్లాలో లేనందున పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కృషివలన ఇక్కడ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు అయిందని, కానీ ప్రస్తుతం ఈ కళాశాల మణుగూరులో నడుస్తుందని, ఇక్కడ కళాశాల నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వ భూమి 10 ఎకరాల అవసరం ఉన్నందున రెవెన్యూ వారితో సర్వే చేయించగా 10 ఎకరాల స్థలం ఒక దగ్గర దొరకలేదని అందువలన కళాశాల నిర్మాణం ఆలస్యం అయిందని త్వరలోనే నిర్మాణం చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు


వుదయం VOODAYAM
Adilabad 30 Nov 2024 Page 4
https://epaper.voodayam.com/clip/78763

## ప్రభుత్వ భవనం, సామాగ్రి శిథిలావస్థకు... చర్యలు ఉంటాయా...

పినపాక నియోజకవర్గం ,నవంబర్29(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం కృష్ణసాగర్ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల పేరుతో ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కూడా ఆ బోర్డు ఇప్పుటి వరకు మార్చలేదు, అందులో ఉన్న సామాగ్రి మొత్తం పాడైపోతున్న పరిస్థితి ఉంది. కానీ అక్కడ పని చేసే సిబ్బంది కానీ అధికారులు కానీ ఆ వైపు కన్నెత్తి చూడకపోవటంతో ప్రభుత్వ సామాగ్రి మొత్తం చదలు పట్టి పాడైపోయిన పరిస్థితి ఏర్పడింది.బోటనీ ల్యాబ్ సామాగ్రి మొత్తం అలాగే. వదిలేస్తరాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కృష్ణ సాగర్ గ్రామంలో గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల ఓటమి ల్యాబ్1.10.2024 నా అధికారికంగా ల్యాబ్ కు సీలు వేశారు.అందులో అనేక రకాల కెమికల్స్ సామాగ్రి మొత్తం కూడా పాడైపోయి దుమ్ము దూళితో చూడటానికి అసహ్యంగా ఉన్నాయి. అవి ఎన్నో సంవత్సరాలుగా వాడుకలో లేకపోవడంతో అక్కడ ఉన్న టేబుల్స్ సామాగ్రి అన్నీ కూడా చెదలు పట్టి పాడైపోతూ ఉన్నాయి.కానీ ఇటీవల మాత్రం అధికారికంగా ఒక నెల క్రితం ఆ ల్యాబ్ కు సీలు వేసి మా పని అయిపోయింది మాకు ఈ బిల్డింగ్ తోను,

ఈ ల్యాబ్ తోను సంబంధం లేదు, అందులో సామాగ్రి పోయిన, ల్యాబ్ లో సామాగ్రి మొత్తం దుమ్మీదూలితో నాశనం అయిపోయిన, మా డ్యూటీ మాత్రం చేసుకుంటూ... మా జీతాలు జేబులో వేసుకుంటాం అన్న రీతిలో అక్కడున్నటువంటి సిబ్బంది, అధికారులు పనిచేయటం శోచనీయం. అది ప్రభుత్వ ఆస్తి కాబట్టి వదిలేసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు గట్టిగా వినపడుతూ ఉన్నాయి. అందులో పనికొచ్చే వస్తువులను ప్రస్తుతం ఉన్న బిల్డింగ్ లోకి మార్చి వాటిని శుభ్రపరిచి అవసరమైన వరకు విద్యార్థులకు ఉపయోగించవచ్చు కానీ ఆ దిశగా అడుగులు వేయకుండా సిబ్బంది మాత్రం తమ డ్యూటీలు చేసుకుంటూ వెళ్ళటం ఆశ్చర్యానికి గురిచేస్తుంది ఎందుకంటే ఆ ప్రాంతం అడవి ప్రాంతంలో ఉండటంతో అధికారులు ఆ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసే అవకాశం లేనందున ఇష్టా రీతిగా ప్రవర్తిస్తున్నారు అనటానికి ఇది నిలువెత్తు నిదర్శనం. చర్యలు ఉంటాయా..ప్రభుత్వ భవనాన్ని అందులో సామాగ్రిని నిర్లక్ష్యంగా వదిలేసి వాటిని పట్టించుకోకుండా సిబ్బందితో వాటిని జాగ్రత్త చేయకుండా ఎవరికి వారు యమునా తీరు మాదిరిగా ఆ ప్రాంతంలో ఆ కాలేజీలో పని చేసే సిబ్బందికి అధికారులకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.అదే తమ ఇంటిలోని పరికరాలు అలా శిథిలవస్తులో ఉండి దుమ్ము దీఫులతో ఉంటే అట్లానే వదిలేస్తారా అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.రోజువారీ వాడే సామాగ్రిని వారు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడం ఆ ప్రాంతాలన్నీ కూడా అస్తవ్యస్తంగా తయారవడం చాలా బాధాకరం.ఇకనైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఈ యొక్క పాఠశాల ప్రదేశాలు అస్తవ్యస్తంగా తయారై బూత్ బంగ్లా ను తలపిస్తూ ఉన్నాయి. ఆ ప్రదేశాలని తాత్కాలికంగా శుభ్రం చేసి అందులో సామాగ్రిని మరమ్మతులు చేసి ప్రస్తుతం కొనసాగుతున్న పాఠశాలలకు వినియోగించేలా చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు

# ఆత్మ రక్షణకు కుంగ్ ఫూ దోహదం

## -మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చంద్.





లక్షెట్టిపేట్, డిసెంబర్ 08 :( వుదయం ప్రతినిధి ): ఆత్మరక్షణ కు కుంగ్ ఫూ కరాటే చాలా అవసరం అవుతుంది అని మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చంద్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ లోని గురునానక్ ఫంక్షన్ హాల్ లో డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫూ ఫోర్త్ మీట్ స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్ షిప్ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చంద్ హాజరై ప్రారంభించారు, ఈ సందర్భంగా కరాటే మాస్టర్ ఆర్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...... పేదవాడికి అందుబాటులో ఉన్న ఆర్ట్ అంటే కుంఫూ కరాటే అని ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలకు కుంగ్ ఫూ నేర్పించాలని అన్నారు. ముఖ్యంగా నేటి యుగంలో మహిళలపై జరుగుతున్నటువంటి దాడుల నుండి తమను తాము కపడుకోవడానికి కుంగ్ ఫూ ఆర్ట్ చాలా ఉపయోగాపడుతుంది అని అన్నారు. పిలల కు భోజన సహాయం చేసినందుకు స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు ధన్యవాదములు తెలిపారు, పోటీలు లో సుమారు 700 మాంది విద్యార్థులు 100 కుంఫూ మాస్టర్లు పాల్గొన్నారని తెలిపారు. జిల్లా నలు మూలాల నుండి విద్యార్థులు రావడం చాలా ఆనందంగా ఉంది అని ప్రభుత్వము కూడా ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు కూడా కుంగ్ ఫూ పై అవగాహన కల్పిస్తూ ఈ విద్యను ప్రతి విద్యార్థికి అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మండల అధ్యక్షులు పింగళి రమేష్ దండేపల్లి మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, దండేపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కల వెంకటేశ్వర్లు,కౌన్సిలర్ సురేష్ నాయక్,రంజిత్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం



కాసిపేట డిసెంబర్ 8 (వుదయం విలేకరి) కాసిపేట మండలంలోని కొండాపూర్ యాప గ్రామ పంచాయతీలో నీ రైస్ మిల్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల కృష్ణ అధ్యక్షతన జరిగిన యువజన కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో గెలుపొందిన మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రావుల అనిల్,బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు చల్లగొండ రాజ్ కుమార్, కాసిపేట మండల అధ్యక్షుడు కనుకుల రాకేష్,బెల్లంపల్లి టౌన్ ప్రెసిడెంట్ సొప్పరి శ్రీకాంత్,ఉపాధ్యక్షుడు ఇమ్ము,జిల్లా కార్యదర్శులు భుక్య సాయి పున్నం,భోగ శ్రావణ్ లను సన్మానించారు ఈ కార్యక్రమంలో వేముల కృష్ణ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ ఎన్నికలలో ప్రేమ్ సాగర్ రావు బలపరిచిన అభ్యర్థులను కష్టపడి గెలిపించిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ,మీ అందరి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉండాలని,అలాగే కష్టపడ్డవారిని కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని వారికి ప్రేమ్ సాగర్ రావు సురేఖమ్మ లు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు అనంతరం జిల్లా అధ్యక్షులు అనిల్ మాట్లాడుతూ ఎన్నికలలో కష్టపడి పని చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు బాల్ మంచ్ రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ బాబు,మైనార్టీ మండల అధ్యక్షుడు శాకీర్, యాప గ్రామ అధ్యక్షుడు చారి,ధర్మరావుపేట గ్రామ అధ్యక్షుడు గోపే శ్రీను,కన్నక రాజు,చిలుకయ్య,పంబల తిరుపతి,శ్రీధర్,నరేష్,రాజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# బంగారు గని గా మారిన పాలేరు వాగు ఇసుక..



అనంతగిరి, వుదయం( డిసెంబర్ 08)నవాగులో జోరుగా ఇసుక దందా పట్టించుకోని అధికారులు..నపగలు రాత్రి తేడా లేకుండా జాతరలా తలపిస్తున్న పాలేరు వాగు...నమొగలాయి కోట గ్రామ సరిహద్దులో కొనసాగుతున్న ఇసుక దందా.... పాలేరు వాగు సరిహద్దులో ఉన్న గ్రామాలైన మొగాలైకోట, పాలారం, చనుపల్లి గ్రామాల అక్రమ దారులు ఇసుక రవాణా యదేచ్ఛగా సాగుతున్న పట్టించుకునే వారే కరువయ్యారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.రెవెన్యూ కార్యాలయం నుండి ఎలాంటి అనుమతి లేకుండా గత కొద్ది రోజులుగా గ్రామంలో జోరుగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.. గత కొద్దిరోజుల వర్షాల ఉధృతికి పాలేరు వాగులో ఇసుక మేటలు వేసి బంగారు గనులుగా మారింది . దీనిని ఆసరాగా చేసుకొని ఇసుక దళారులు ప్రభుత్వ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఆర్జనకు సిద్ధమయ్యారు. కొంతమంది ఇసుక దళారులు రాత్రి పగలు తేడా లేకుండా జోరుగా ఇసుక రవాణా చేసుకుంటూ డబ్బులు దండుకుంటున్నారు. ఆదివారం సైతం ఇసుక రవాణా చేస్తూ డబ్బులు గడిస్తున్నారు. అక్రమ తవ్వకాల వల్ల కాలువలు వాగులు వ్యవసాయ పొలాలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ ఇసుక 6 వేల వరకు విక్రయిస్తున్నట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణా మూలంగా భూగర్భజలాలు అడుగంటి బోరు బావుల్లో నీటిమట్టం పడిపోతుందని రైతులు వాపోతున్నారు. గత కొన్ని రోజుల క్రితం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో సైతం ఇసుక అక్రమ రవాణా కొనసాగిన నేపథ్యంలో పోలీసులు రంగప్రవేశంతో పూర్తిస్థాయిలో కట్టడి చేశారు. అదే తరహాలో మొగలాయి కోట, పాలారం చనుపల్లి గ్రామంలో సైతం ఇసుక రవాణాను పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వెయ్యాలని గ్రామస్తులు కోరుతున్నారు.

- వివరణమండల రెవిన్యూ అధికారిని సంప్రదించగా అందుబాటులో ఉన్న రెవెన్యూ అధికారులను మొగాలైకోట గ్రామంలో ఇసుక తరలిస్తున్న ఘటన స్థలానికి వెళ్లి ట్రాక్టర్లను సీజ్ చేయమని ఆదేశాలిచ్చారు. అక్రమ ఇసుక రవాణా జరిపితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేదిలేదు అన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లిన ఉప్పల రమేష్.

**జిల్లా జర్నలిస్టులందరికీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రత్యేక దర్శనం**

**త్వరలోనే ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**గౌరవభృతి అందిస్తూ, బీబీనగర్ టోల్గేట్ వద్ద వాహన అనుమతికి కృషి చేస్తానన్న బీర్ల అయిలయ్య.**



యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 8 వుదయం ప్రతినిధి : జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. ఆదివారం యాదగిరిగుట్టలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడాది విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్ మాట్లాడుతూ జర్నలిస్టులందరికీ యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రత్యేక గర్భాలయ దర్శనం కల్పించాలని కోరగా వెంటనే జిల్లాలోని జర్నలిస్టులందరికీ గర్భాలయ దర్శనం కల్పించేలా ఈవో ద్వారా ఉత్తర్వులు జారీ చేయించనున్నట్లు బీర్ల ఐలయ్య చెప్పారు. జర్నలిస్టులందరికీ ప్లాట్లు ఇందిరమ్మ ఇండ్లు, నిర్మాణాలు చేపట్టాలని కోరగా త్వరలోనే అట్టి కార్యాచరణ చేపట్టనున్నట్లు ఆయన హామీ ఇచ్చారు. తన గౌరవ వేతనం నుండి జర్నలిస్టులకు గౌరవంగా బృతి ఇవ్వనున్నట్లు, బీబీనగర్ టోల్గేట్ వద్ద వాహనాలకు అనుమతించేలా కృషిచేనున్నట్లు హామీ ఇచ్చారు. జర్నలిస్టులందరికీ కార్పొరేట్ వైద్యం రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు రవాణా కల్పించేందుకు అసెంబ్లీలోముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు.

కరోనా సమయంలో జర్నలిస్టులను ఆదుకొని, జర్నలిస్టుల సమస్యలను దృష్టికి తీసుకెళ్లిన వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన బీర్ల ఐలయ్యకు పాల్గొన్న జర్నలిస్టులందరూ చప్పట్లతో అభినందనలు తెలుపుతూ కృతజ్ఞతలు చెప్పారు.

# మహాజన మహిళా సమైక్య ఆధ్వర్యంలో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చాలని ఎమ్మెల్యేకి వినతిపత్రం....



భద్రాచలం నియోజకవర్గం డిసెంబర్08(వుదయం ప్రతినిధి): భద్రాచలంలో నివసిస్తున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలని మహాజన మహిళా సమైక్య ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి వినతిపత్రం అందజేశారు సందర్భంగా మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత మాట్లాడుతూ.... భద్రాచల పట్టణంలో అనేక సంవత్సరాలుగా కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేదలు సొంత ఇల్లు లేక అనేక సంవత్సరాలుగా అద్దె ఇళ్లలో జీవనానికి కొనసాగిస్తున్నారని అన్నారు. గత తెలంగాణ ప్రభుత్వంలో పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు కట్టిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు పేదలకు దక్కుతాయని ఆశతో ఉన్నవారికి నిరాశ మిగిలిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లోనైన పేదల సొంతింటి కల నెరవేరుతుందని అనుకునే లోపే మరల భంగపాటు జరిగిందని ఆవేదన వ్యక్తపరిచారు. గతంలో మనుబోతుల చెరువు ప్రాంతంలో నిరుపేదలు తాత్కాలిక గుడిసెలు ఏర్పాటు చేసుకున్నప్పుడు అప్పటి తహసిల్దార్ ఆర్డీవో ఇచ్చిన హామీలను కూడా పట్టించుకోవడం అనేది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. పేదలు తమకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని అమర నిరాహార దీక్ష చేసిన సందర్భంలో అప్పటి ఆర్డీవో తో మహాజననేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఫోన్ ద్వారా వివరణ అడగడంతో సొంతిల్లు లేని నీరు పేదలకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన మాకు ఇవ్వకుండా వేరే వారికి ఇవ్వడంతో గతంలో ఎమ్మార్వో ఆర్డీవో గార్లు మాకు ఇచ్చిన హామీలనునెరవేర్చాలని,భద్రాచలం స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుకి వినతిపత్రం అందించడం జరిగింది అని తెలిపారు. ఉంటానికి ఇంటి స్థలం లేక అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నామని, ఇందిరమ్మ పథకం సొంత స్థలం ఉన్న వాళ్ళకి వర్తిస్తుందని, సొంత స్థలం లేని మాలాంటి వాళ్ళ పరిస్థితి ఏంటని మొరపెట్టుకోవడం జరిగిందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే , కాంగ్రెస్ ప్రభుత్వం సొంత స్థలం లేనటువంటి మాలాంటి నిరుపేదలకు స్థలం ఇప్పించి, ఇందిరమ్మ ఇల్లు వర్తింపచేయాలని విజ్ఞప్తి చేశారు. మాదిగ మహిళ సమైఖ్య జిల్లా ఉపధ్యక్షులు కొప్పుల నాగమణి, జిల్లా కార్యదర్శి గడ్డల కృష్ణ వేణి, మహాజన మహిళ సమైఖ్య జిల్లా ఉపధ్యక్షురాలు కుంచర్ల కుమారి, మండల నాయకులు ఉషారాణి, దుబ్బికుంట మేరీ, పెద్దింటి లలిత కుమారి, రావుల నిర్మలమ్మ,కోట కల్యాణి,స్వాతి,పార్వతి, ఎస్.కె రహీమా, కృష్ణ వేణి,సాయి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని గాలికి వదిలేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

**తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి.**

**విద్యాశాఖ మంత్రినీ వెంటనే నియమించాలి.**

**ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ .**




భూపాలపల్లి డిసెంబర్08(వుదయం ప్రతినిధి): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా సెంటర్లో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీఎంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ గడచిన సంవత్సర కాలంలో విద్యా రంగంలో అనేకమైనటువంటి సమస్యలు వచ్చాయని వారు అన్నారు అదేవిధంగా గత ఆరు సంవత్సరాల గా ఎనిమిది వేల కోట్లకు పైగా స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర పడుతున్నారు. అని వారు అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వమే ఆనవాయితీ గా తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుంది అని వారు అన్నారు దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అధిక శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి విద్యార్థులని మోసం చేసింది అదే విధంగా అసెంబ్లీలో విద్యారంగ సమస్యల పైన మాట్లాడకపోవడం ఈ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గం అని వారు అన్నారు.. విద్యార్థి సంఘాల నాయకులతో ఎలాంటి చర్చలు జరపకుండా వాళ్లకు ఇష్టానుసారంగా నిర్ణయాలు చేస్తున్నారు . ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలమైన ఇంకా రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి నియమించకపోవడం సిగ్గు చేటు అని వారు అన్నారు అదేవిధంగా ఒక దిక్కు ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి బిల్డింగ్స్ మంచిగా లేకపోవడం వల్ల తల్లిదండ్రులు స్కూలుకు పంపించడానికి ఆలోచించే దౌర్భాగ్యస్థితి వచ్చిందని వారు ఈ ప్రభుత్వాన్ని ద్విజయపడ్డారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరొచ్చినట్టు వివరించకుండా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ వింతల విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది అదేవిధంగా ఎస్ఎం హెచ్ హాస్టల్స్ సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేయడం జరిగింది.. విద్యా రంగం గురించి ఇలాంటి చర్చలు చేయకుండా విద్యారంగాన్ని గాలికి వదిలేస్తూ పేరుకు ప్రజాస్వామ్యం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం అని బూటకపు మాటలు చెప్పి అటు విద్యార్థులను ఇటు ప్రజలను మోసం చేస్తుంది తక్షణమే రాష్ట్రప్రభుత్వం నీకి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేయడం జరిగింది అదేవిధంగా ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకారం విద్యారంగానికి అధిక శాతం నిధులు కేటాయిస్తూ వెంటనే జీవోను జారీ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది గత బి ఆర్ ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని.. వారు ఈ సందర్భంగా విచారించారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది అదేవిధంగా గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి అద్దె భవనాల్లో కొనసాగుతున్న కేజీబీవీ హాస్టల్స్ కు సొంతభవనాలు ఏర్పాటు చేయాలి... దాంతోపాటు ఇంటర్ నుంచి డిగ్రీ వరకు పీజీ వరకు చదువుకుంటున్నటువంటి విద్యార్థులకు సంబంధించిన .. హాస్టల్స్ లో సొంత భవనాలు ఏర్పాటుచేసి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు... దాంతోపాటు రాష్ట్రంలో పెరిగిన ధరలకు అనుకున్నాను చార్జీలు పెంచుతూ మేస్ చార్జీలు పెంచి ఇవ్వాలని వారు. డిమాండ్ చేశారు తక్షణమే స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ దాంతో పాటు డైట్ బిల్లును పాకాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన..గాదరి కిషోర్ కుమార్





తుంగతుర్తి/ శాలిగౌరారం, డిసెంబర్ 8, (వుదయం ప్రతినిధి): తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని శాలిగౌరారం మండలం, ఇటుకులపహాడ్ గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అక్కెనపల్లి శ్రీరాములు నూతన గృహ ప్రవేశం కార్యక్రమానికి మాజీ తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండల పార్టీ నాయకులతో కలిసి కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కిషోర్ వెంట శాలిగౌరారం మండల పార్టీ అధ్యక్షుడు, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కట్ట వెంకట్ రెడ్డి ,మామిడి సర్వయ్య , మండల యూత్ అధ్యక్షుడు కల్లూరి నాగరాజు గౌడ్, గుజిలాల్ శేఖర్ బాబు, జేరిపోతుల చంద్రమౌళి , రాపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

# హృదయ పూర్వక ఆత్మీయ భరోస ఆర్థిక సహాయం.



భూపాలపల్లి డిసెంబర్08(వుదయం ప్రతినిధి): జయ శంకర్ భూపాలపల్లి జిల్లాటేకుమట్ల మండలం సోమన పల్లి గ్రామంలోఇటీవలె అనారోగ్యంతో మృతి చెందినమారే పెల్లి పోచమ్మ కుటుంబ సభ్యులకు (వారి కుమారుడు రాజుకి)15000-/పదిహేను వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి గ్రామ ఐక్యతను చాటుకున్నారు గ్రామ యువకులు మల్లేష్, రాజుకుమార్,చంద్రమౌళి, దేవేందర్ ,నరేందర్, కిరణ్,అరుణ్, అశ్వద్ధామ, కార్తీక్, ప్రణయ్, ప్రదీప్, అంజలి, అజయ్, విజయ్, ధనుష్,మధు, రామ్ చరణ్.

# 108 అంబులెన్స్ ని ప్రారంభించిన భూపాలపల్లి ఎమ్మెల్యే జి ఎస్ ఆర్



శాయంపేట 08 (వుదయం ప్రతినిధి) ఈరోజు సాయంత్రం భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండల కేంద్రంలో 108 నూతన అంబులెన్స్ ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శాయంపేట మండల ప్రజలకు ఎన్నికల ముందు 108 అంబులెన్స్ ను ఇస్తానని చెప్పి ఇచ్చిన హామీని ఈరోజు నిలబెట్టుకున్నానని అన్నారు. శాయంపేటకు మొదటినుండి అంబులెన్స్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారని, ఇప్పటి నుండి ఇక సమస్య ఉండదని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# స్వయం ఉపాధి కల్పించుకొని ఆర్థికంగా ఎదగాలి

సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ సంజీవ యాదవ్



వెల్దండ డిసెంబర్ 8 (వుద యం ప్రతినిధి) స్వయం ఉపాధి కల్పించుకొని ఆర్థికంగా ఎదగాలని కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ సంజీవ యాదవ్ పేర్కొన్నారు మండల కేంద్రంలో తానేష్ యాదవ్ కు చెందిన శ్రీకృష్ణ పశువుల దానా షాప్ ను ప్రారంభించారు రైతులకు నాణ్యమైన దాన సంచులను విక్రయించాలని సూచించారు అదేవిధంగా కల్వకుర్తి రైతాంగానికి విజయ డైరీ పాల ఉత్పత్తిదారుల రైతులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని మన జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు ను కోరారు . రైతులు పాల ఉత్పత్తిపై ఆధారపడి ఉన్నారు. కాబట్టి మరోసారి పాల బిల్లులు కోసం తెలంగాణ పాడి పరిశ్రమ విజయ డైరీ చైర్మన్ తో మాట్లాడి సకాలంలో పాల బిల్లులు వచ్చే విధంగా చూస్తాన్నారు . నాయకు మీసాల అంజయ్య లచ్చిరాం నాయక్, సుధీర్ నాయక్ శీను నాయక్ ఉన్నారు.

# ఉచిత భద్రత సిలిండర్ కిట్లు పంపిణీ చేసిన మంత్రి సుభాష్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వు దయం బ్యూరో బోడపాటి వరప్రసాద్



సూక్ష్మ, మధ్య, చిన్న తరహా పరిశ్రమలు ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ద్వారా శ్రీకరి ఇన్నోవేషన్ అండ్ ఇంప్లిమెంటేషన్ కంపెనీలో పరీక్ష ఆధారంగా ఉత్తీర్ణులైన ప్రమాదరహిత రక్షక కవచల గ్రూప్ ఫెసిలిటేటర్స్ కు మంత్రి సుభాష్ ఆదివారం సేఫ్టీ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఫెసిలిటేటర్ గా ఎంపికైన వారంతా ఎమ్ ఏ స్ ఎమ్ ఈ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పరిశ్రమల్లో నాణ్యత ప్రమాణాలు, భద్రతా చర్యలు, బాల కార్మికులు పనిలో లేకుండాచర్యలు, పరిశ్రమల్లో మహిళలకు కల్పించే సౌకర్యాలు, వైద్య బీమా సౌకర్యాలు వంటివి తనిఖీ చేసి క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు రిపోర్ట్ పంపిస్తారన్నారు. తద్వారా సూక్ష్మ, మధ్య తరహా,చిన్న తరహా పరిశ్రమల్లో యాజమాన్యాలు తీసుకుంటున్న చర్యలు,జాగ్రత్తలు నిశితంగా పరిశీలించే అవకాశం ఉంటుందన్నారు. తనిఖీల ద్వారా పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా ముందస్తు నివారణ చెయ్య వచ్చని మంత్రి సుభాష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పీకే పీ ప్రసాద్, శ్రీకరి ఇన్నోవేసన్స్ మేనేజింగ్ డైరెక్టర్ టీవీఎస్ వినోద్ కుమార్, ప్రాజెక్ట్ ఇన్చార్జ్ సయ్యద్ చాన్ బాబు, ప్రాజెక్ట్ మేనేజర్లు హేమంత్ కుమార్, రాచూరి వెంకటేష్, అడ్మిన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సుజిత్ రావు



మేట్ పల్లి డిసెంబర్ 08 (వుదయం విలేఖరి) జగిత్యాల జిల్లా యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించిన కోరుట్ల నియోజకవర్గ నాయకులతో కలిసి ఆదివారం పొట్ట బద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని వారి స్వగ్రామ్ ఇందిరాభవన్లో మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి డెలివరీ కల్వకుంట్ల సుచిత్ర ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ నాయకులను మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పూన గోవర్ధన్ రెడ్డి లను సన్మానించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనంతరం నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బీరం రాజేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి జగిత్యాల నియోజకవర్గం అధ్యక్షులు స్వామిని సన్మానించిన టిపిసిసి డెలివరీ కల్వకుంట్ల సుజిత్ రావు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితోపాటు టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుచిత్రరావు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బీరం రాజశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు స్వామి కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

## సబ్ మార్కెట్ యార్డ్ను సందర్శించిన ఎమ్మెల్యే దొంతి.

ఖానాపురం డిసెంబర్08(వుదయం ప్రతినిధి): ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని కాంటాలను వేగవంతం చేయాలని కొనుగోలు ఇన్చార్జిలను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశించారు. మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రా%శీ%ను ఎమ్మెల్యే రెవిన్యూ శాఖ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు నాయకులు రైతులతో కలిసి సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధన మేరకు వరి ధాన్యమును రైతులు శుభ్రం చేసుకుని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చిన వెంటనే మ్యాచర్స్ చూసి ధాన్యమును కొనుగోలు చేస్తారని రైతులకు ఎమ్మెల్యే తెలుపుతూ, కొనుగోలు కేంద్రంలోని వరి ధాన్యమును ఎమ్మెల్యే స్వయంగా తేమ శాతం చూడగా వర్షాభావ పరిస్థితితో 30 కి పైగా తేమశాతం చూపిస్తున్నాయని తెలుపుతూ, కొంచెం ఎండ పోడా వస్తే ధాన్యం త్వరగా అరి మ్యాచర్ వస్తాయని రైతులకు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి ఉమారాణి, తహసిల్దార్ పీ కిరణ్ కుమార్, దుగ్గొండి సీఐ సాయిరమణ, ఎస్ఐ సిహెచ్ రఘుపతి, ఏవో భోగ శ్రీనివాస్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, జిల్లా అధికార ప్రతినిధి తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు



ఎస్.కె ముస్తాఫా, మాజీ ఎంపీటీసీలు బలుగూరి విజాకర్ రావు, మూడు పూల్ సింగ్, నాయకులు రైతులు వేములపల్లి వెంకటప్రసాదరావు, వీరమనేని సాగర్ రావు,

మోడె%శీ% ఎలాగౌడ్,చెడిపాక ఉపేందర్, మారబోయిన రాములు, భూక్య నర్సింహానాయకు, ఎస్కే లాల్ సాబ్, పిండి కుమార్, ఎస్కే కమాలుద్దీన్,మోహన్ నాయక్, కోనుకటి రాజు, కోరే రాములు,వల్లే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యాసంగిలో రైతులందరూ సన్న వడ్లు సాగు చేయాలి...

మార్కెట్ కమిటీ చైర్పర్సన్ కూన గోవర్ధన్



మెట్ పల్లి డిసెంబర్ 08 (వుదయం విలేఖరి) యాసంగిలో రైతులు సన్నవడ్లు పండించి 500 రూపాయల బోనస్ పొందాలని మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూనగోవర్ధన్ రైతులను కోరారు రైతులు ఎలాంటి సందేహం లేకుండా సన్నవడ్లు సాగు చేయాలనీ సన్నవడ్లుకు 500 రూపాయల బోనస్ నిరంతరం కొనసాగే పక్రియ అని డిమాండ్ ఉన్న సన్న వడ్లను సాగు చేసి లాభసాటి దిగుబడులు పొందాలని రైతులను కోరారు ఈకార్యక్రమంలో మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్న రెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందే మారుతీ మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబొద్దీన్ పాషా ఎండి జాఫర్ కాటి పెల్లి మహేష్ గోల్కొండ ప్రవీణ్ అమ్ముల పవన్ తదితరులు పాల్గొన్నారు

# ఇష్టా రీతిగా వ్యవహరిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శులు








ముధోల్, డిసెంబర్ 8,(వుదయం ప్రతినిధి): గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరగాలంటే పంచాయతీ సెక్రెటరీలదే కీలకం. అయితే ముధోల్ మండలంలోని పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సమయ పాలన పాటించరని వినికిడి. ఉదయం నుండి సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు తెరిచి ఉండాల్సిన గ్రామ పంచాయతీ కార్యాలయం మధ్యాహ్నం సమయం కాకముందే తలుపులు మూసి తాళం వేసేస్తున్నారు. సంబంధిత గ్రామస్తులను ఆంధ్రప్రభ అడుగగా సమయం 2 అయినది కదా ఇప్పుడు ఎవరు గ్రామపంచాయతిలో ఉండరని సమాధానం చెప్పారు. బ్రహ్మాన్గావ్ గ్రామంలో భవనం సరిగాలేకపోవడంతో రైతువేదికలో నిర్వహిస్తున్న గ్రామసచివాలయ పనులు ఒంటి గంటకే రైతువేదికకు తాళం వేశారు. విట్టోలి,విట్టోలి తాండ ఇలా మండలంలోని పలు సచివాలయాలది ఇదే పరిస్థితి అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అంటే పంచాయతీ కార్యదర్శి కార్యాలయంలో ఉంటేనే తాళం ఉండదా అనే ప్రశ్న వస్తోందనడానికి సందేహం లేదు. ఇదే విషయం సదరు పంచాయతీ సెక్రెటరీలను అడగగా తమకు జూమ్ మీటింగ్ ఉండడంతో మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లాల్సి వచ్చిందని చెప్పుకొచ్చారు. ఏది ఏమైనా పంచాయతీ సెక్రెటరీలు గ్రామ పంచాయతీ కార్యాలయం సాయంత్రం వరకు తెరిచి ఉంచాల్సిన నిబధనలను బేఖాతరు చేస్తున్నారనేది స్పష్టం అవుతోంది. పలు గ్రామాపంచాయతిలకు తాళం వేసివుండంపై ఎంపీడీఓ శివప్రసాద్ ని అడగగా 11.30 నుండి 2 గంటల వరకు జూమ్ మీటింగ్ విషయం వాస్తవమేనని తెలిపారు.గ్రామ పంచాయతీ కార్యాలయం మాత్రం తప్పకుండా సాయంత్రం వరకు తెరిచి ఉంచాల్సిన బాధ్యత మాత్రం పంచాయతీ సెక్రెటరీలదేనని స్పష్టం చేశారు.విధుల్లో నిర్లక్ష్యం, సమయ పాలన పాటించని వారిపై తప్పకుండ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# హెలికాప్టర్ల పై విహారయాత్రల పేరుతో అధికార దుర్వినియోగం..... బొల్లం మల్లయ్య యాదవ్

%కోదాడ టౌన్ డిసెంబర్ 8(వుదయం) కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఇప్పటికైనా అమలు చేసి చిత్తశుద్ధి చాటుకోవాలని కోదాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. అభివృద్ధి అంటే రయ్ రయ్ అని మంత్రులతో పర్యటన చేయటం కాదని అన్నారు. కోదాడలో పదేళ్లు ఉత్తమ్ ఐదేళ్లు పద్మావతి ఎమ్మెల్యేలుగా ఉండి అభివృద్ధి చేసింది శూన్యమని అన్నారు. కోదాడ పట్టణంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం రోడ్డు వైడింగ్ పనులు తన హయాంలోనే జరిగాయని, రైతులు వరి పంట వేసేటప్పుడు చిన్న గుడ్లకే బోనస్ ఇస్తామని వ్యవసాయ శాఖ అధికారులు ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు. ఫోటోలు కోసం పేపర్లలో వార్తల కోసం ఐకెపి కేంద్రాలు తొలిత ప్రారంభించారని తాము



రైతుల వద్దకు తిరిగిన తర్వాతే ప్రభుత్వం దిగి వచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేసిందన్నారు. కౌలు రైతులను నట్టేట ముంచిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. యాదాద్రి ధర్మల్ పవర్ స్టేషన్ కెసిఆర్ మొదలుపెట్టే తామే ప్రారంభించామని మంత్రులు ముఖ్యమంత్రి చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షులు నయీం మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి నాయకులు గట్టు శివాజీ నాయక్, అనంతుల ఆంజనేయులు, శెట్టి సురేష్, యూత్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, దొంతగాని అప్పారావు, జిల్లా బోసు బాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నారామణపురం గ్రామ పంచాయితి కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కు వినతిపత్రం.

బయ్యారం డిసెంబర్08(వుదయం ప్రతినిధి): బయ్యారం మండలం నారాయణపురం గ్రామ పంచాయితి కార్యదర్శిగా కొనసాగుతున్నటువంటి డొలు రమేష్ తన పదవిని అడ్డం పెట్టుకొని ఇంటి పట్టాల పేరులో 5000 వేలు, కళ్యాణి లక్ష్మీ చేయిస్తాననని 10,000 వేలు, న్రేగ్స్ ఎన్జిఈఆర్ఎస్ గొర్ల షెడ్ చేయిస్తానని నలుగురి దగ్గర ర20,000 వేలు, గ్రామ పంచాయితీ వర్క్ చేయించుకోని 31,000 వేల రూపాయలు తన ఖాతాలో జమా చేసుకొని పని చేసిన డబ్బులు ఇవ్వకుండా ఎగనామం పెట్టాడని అవినీతి తిమింగిళంగా,అమాయక జనాల దగ్గర నుండి వేల రూపాయలను దొచుకతిట్టున్న డోలు రమేష్ బాగోతం నిలదీసిన గ్రామస్తులను కులం పేరుతో దూషిస్తూ దౌర్భన్యానికి పాల్పడుతూ చెదిరించుతున్నాడని కార్యదర్శిగా కొనసాగుతున్న డోలు రమేష్ ఏ ఒక్క రోజు తన డ్యూటి చేసిన పాపాన పోలేదని తన డ్యూటి చెయ్యకుండానే జీతం మాత్రం నెల నెల తీసుకుంటూ తప్పుడు పద్దతిలో వ్యవహారిస్తున్నాడు.డోలు రమేష్ అవినీతి గురించి తన దౌర్జన్యాల గురించి ఉన్నత అధికారులు గ్రామస్తులు ఫిర్యాదు చేసిన ప్రయోనం లేదు.అధికారులు చేదాం చూద్దాం అంటూ కాలం గడుపుతున్నారు.డోలు రమేష్ పై ఎటువంటి చర్యలు తీసుకోలేదు.ఇలాంటి అవినీతి అక్రమ సంపాదనకు అలవాటు పడి,ఇదేంటి అడిగిన వాన్ని కులం పేరులో



దూషిస్తూ మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినుట్లుగా దౌర్జన్యంగా వ్యవహరించిన డోలు రమేష్ను ఉద్యోగం నుంచి బర్థారఫ్ చేయాలని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య కు వినతి పత్రం అందించిన గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో బాలయ్య.కొమరయ్య,రమణ,మల్లయ్య, స్వామి, వీరస్వామి, సురేష్,బిక్షం,రాము,పుల్లారావు,ప్రభాకర్.సోమయ్య,రాంచంద్,సాయిబాబు,మోహన్ రావు,ఉమా,బాలయ్య,గణేష్, సంపత్,బాలయ్య.సుధాకర్, కోటి తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేద వైద్య సేవల ప్రయోజనాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## -టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి.

కోదాడ టౌన్ డిసెంబర్ 8(వుదయం) కోదాడ వాసవి యూత్ క్లబ్ సామాజిక సేవలు ప్రశంసనీయమని టి పి సి సి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, సూర్యాపేట గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. ఆదివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో కోదాడ వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆయుర్వేద మెగా వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఆయుర్వేద వైద్యంలో నిపుణులైన వైద్యులు హైదరాబాద్ నుండి కోదాడకు వచ్చి పట్టణ ప్రజలందరికీ ఉచితంగా వైద్య సేవలు అందించడం ప్రశంసనీయమన్నారు. పట్టణ ప్రజలు వాసవి క్లబ్ సామాజిక సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యంతో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని సైడ్ బెనిఫిట్స్ ఉంటాయన్నారు ఆయుర్వేద



వైద్యం రోగాలను శాశ్వతంగా నివారిస్తుంది అన్నారు ఈ సందర్భంగా హైదరాబాదు నుండి వచ్చిన వైద్యులను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సుమారు 500 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఇమ్మడి అనంత చక్రవర్తి డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, జిల్లా పెట్రోలియం డీలర్స్ సంఘ అధ్యక్షులు ఇమ్మడి రమేష్, నాయకులు పైడిమర్రి సత్యబాబు గరినే శ్రీధర్ ఓరుగంటి పాండు, ఖదీర్, రాయపూడి వెంకటనారాయణ ,కొమరగిరి రంగారావు, పందిరి సత్యనారాయణ, వాసవి క్లబ్ బాధ్యులు పబ్బ గీత చల్లా లక్ష్మీనరసయ్య, గుడుగుంట్ల అఖిల్, బెలీదే భరత్, ఓరుగంటి నిఖిల్, వైద్యులు శ్రీజా రెడ్డి లక్ష్మీ ప్రసన్న అమృత, హరీష్ ,సుప్రీమ్, ప్రవల్లిక, మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు కోట లో అఖిల పక్ష సమావేశం.



వరంగల్ వెస్ట్ , డిసెంబర్ 8(వుదయం విలేకరి) తూర్పు కోట అఖిల పక్షం, గ్రామ పెద్దల సమావేశం స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ అధ్యక్షతన కార్పొరేటర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న అఖిల పక్ష నాయకులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ తూర్పు కోటలో సీసీ కెమెరాల ఏర్పాటు విషయం గురించి చర్చించడం జరిగింది.. అఖిల పక్షం ఏకగ్రీవంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలనీ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో అఖిలా పక్ష నాయకులు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, ఎల్లయ్య సార్,కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు బోయిని దూడయ్య,వీరన్న సంగరాబోయిన చందర్,బెడదా వీరన్న, ఆరసం రాంబాబు, బోలుగోడు శ్రీనివాస్, కర్ణాకర్,కేశకరాజు,ప్రతాప్,మేకల కుమార్, రాజమల్లు, బిఆర్ఎస్ నాయకులు వాసుదేవ్, శ్రీధర్, విజయ్, ధర్మరాజువరంగల్ వెస్ట్ , విజయ్ , నాయకులు గన్నరాపు రమేష్, జగదీశ్,లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## చరవాణి అందించిన నిజాయితీ చాటిన దేవస్థానం సిబ్బంది

## సిబ్బందిని అభినందించిన భక్తులు



ధర్మపురి,డిసెంబర్ 08 (వుదయం విలేఖరి): మహారాష్ట్ర కు చెందిన భక్తుడు దేవస్థానం వసతి గృహంలో మర్చిపోయిన చరవానిని తిరిగి అంద జేసిన ఘటన ధర్మపురి పట్టణంలో చోటుచేసుకుంది. ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ కథనం మేరకు ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానానికి సంబంధించి బస్టాండ్ వద్ద ఉన్న వసతి గృహాల్లో మహారాష్ట్ర కు చెందిన దేగ్లూర్ (నాందేడ్ ) మనోజ్ నరేంద్ర సక్రే కు చెందిన 17 వేల రూపాయల విలువైన ఫోన్ ను ధర్మశాలలో మర్చిపోగా వసతి గృహ ఇన్చార్జ్ ఎస్ వంశీకృష్ణ గౌడ్ కు కనిపించింది. సిబ్బంది వెంటనే ఆలయ ఈవో కు విషయం తెలుపగా వారి ఆదేశాల మేరకు ఆదివారం సదరు భక్తునికి వసతి గృహ ప్రాంగణంలో చరవాణిని అందజేశారు.

ఈ ఘటనపై భక్తులు దేవస్థానం సిబ్బంది నిజాయితీపై హర్షం వ్యక్తం చేశారు.

# అధికారుల రైతుల సమన్వయంతో చివరి ఆయకట్టు వరకు నీటిని అందిస్తాం.

- ఆయకట్టు కాలువలన్నీటిని శుభ్రం చేయిస్తాం.
- ఆయకట్టు రైతులు సమన్వయం పాటించాలి.
- పాకాల రబీ తైబంది ఖరారు.
- ఈ నెల 25న రెండవ పంటకు పాకాల నీటిని విడుదల.
- నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.





ఖానాపురం డిసెంబర్08(వుదయం ప్రతినిధి): అధికారుల రైతుల సమన్వయంతో పాకాల ఆయకట్టు చివరి రైతుల పంట పొలాలకు పాకాల సరస్సు నీటిని సమృద్ధిగా అందిస్తామని నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆయకట్టు రైతులకు తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో రెవిన్యూ శాఖ , ఇరిగేషన్ శాఖ, నాయకులు, రైతులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై ఆయకట్టు రైతులు నూటికి 90 శాతం రైతుల అభిప్రాయాల మేరకు పాకాల ఆయకట్టు రెండవ పంటకు పూర్తిస్థాయిలో రెండో పంటకు 18 ఎకరాలకు పైగా తైబందిని అధికారుల నాయకుల రైతుల సమక్షంలో ఖరారు చేసినట్లు ఎమ్మెల్యే తెలుపుతూ, ఈనెల 25న లాంచనంగా పాకాల సరస్సు ఆయకట్టు రెండో పంటకు నీటిని రైతుల నాయకుల అధికారుల సమక్షంలో విడుదల చేస్తామని ఆయకట్టు రైతులకు తెలుపుతూ, నీటిని వృధా చేయకుండా రైతులు అధికారుల సమక్షంలో పంట పొలాలకు నీటిని అందించాలని అధికారులకు రైతులకు తెలుపుతూ, ఆయకట్టు కాలవలన్నీటిని రెండుసార్లు పూడిక పనులుగాని చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయడం తదితర పనులన్నిటికీ నిధులను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయిస్తానని అధికారులకు రైతులకు నాయకులకు ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచన మేరకు రైతులు తక్కువ రోజులలో ఎక్కువ దిగుబడి వచ్చే విత్తనాలను రైతులు ఎంచుకొని నాటుకోవాలని రైతులకు తెలుపుతూ, ఏప్రిల్ 30 లోపు పంటలను పూర్తిస్థాయిలో వరి ధాన్యమును కొనుగోలు చేసుకునే విధంగా రైతులు వ్యవసాయ శాఖ సలహా సూచన పాటించి ముందుకు వెళ్లాలని తెలుపుతూ, ఏప్రిల్ 30 తర్వాత రాళ్ల వర్షాలు పడే పరిస్థితులు ఎక్కువగా ఉన్నందున రైతులు ఆ దిశగా ఆలోచించి వరి పంటలను ఎంచుకోవాలని మండల రైతులకు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే ప్రభుత్వం ద్వారా రెండు వందల ఇరవై కోట్లు మంజూరు అయ్యాయని అట్టి నిధులతో పాకాల సరస్సు తూముల, పాకాల కట్ట మరమ్మతులు, పాకాల కాలువలన్నీటికి కాంక్రీట్ తో లైనింగ్ తదితర పనులన్నీ పూర్తి చేయాలి కనుక రైతులు ఆ దిశగా ఆలోచించి రెండవ పంటను వేసుకోవాలని రైతులకు తెలుపుతూ, ఇరిగేషన్ అధికారుల రెవెన్యూ అధికారుల సమన్వయంతో ఆయకట్టు రైతులకు రెండో పంట చివరి వరకు నీటిని రైతుల సమన్వయంతో అందించాలని అధికారులకు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి ఉమారాణి, ఇరిగేషన్ ఈఈ సుదర్శన్ రావు, తహసిల్దార్ పీ కిరణ్ కుమార్,డిఈ రమేష్, దుగ్గొండి సీఐ సాయిరమణ, ఎస్ఐ సిహెచ్ రఘుపతి, ఏవో భోగ శ్రీనివాస్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, జిల్లా అధికార ప్రతినిధి తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె ముస్తాఫా, మాజీ ఎంపీటీసీలు బలుగూరి విజాకర్ రావు, మూడు పూల్ సింగ్, నాయకులు రైతులు వేములపల్లి వెంకటప్రసాదరావు, వీరమనేని సాగర్ రావు, మోడె%శీ% ఎలాగౌడ్,చెడిపాక ఉపేందర్, మారబోయిన రాములు, భూక్యా నరసింహనాయక్, ఎస్కే లాల్ సాబ్, పిండి కుమార్, ఎస్కే కమాలుద్దీన్,మోహన్ నాయక్, కోనుకటి రాజు, కోరే రాములు, ఏనుగుతల వెంకటనారాయణ, వల్లే శ్రీనివాస్, తక్కెలపల్లి సంపత్ రావు, ఎర్రబెల్లి బలరాం, బాబు, ఇరిగేషన్ ఏఈలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్పస్వామి పల్లివేట.

పట్టణంలోని పురవీధులన్నీ అయ్యప్ప నామస్మరణతో కాషాయ జెండాలతో మార్మోగినవి.

మహిళల కోలాటాలు,డప్పు చప్పుళ్ళతో అయ్యప్పస్వామి ఊరేగింపు.







నర్సంపేట డిసెంబర్08(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 24 వ మండల పూజల మహోత్సవాలలో భాగంగా అయ్యప్పస్వామికి పల్లివేట కార్యక్రమం శ్రీధర్మ శాస్తా అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్టు కమిటీ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో ట్రస్ట్ అధ్యక్షుడు సైపా సురేష్ అధ్యక్షతన అదివారం వైభవంగా జరిగాయి. శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి పల్లివేట మహోత్సవం అలాగే మహా అన్నప్రసాద దాతగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఉన్నారు. వేదపండితులు, కేరళ సాంప్రదాయ తాంత్రిక వేత్త, బ్రహ్మశ్రీ శ్రీమాన్ డాక్టర్ చంద్రమౌళి వెంకటేష్ శర్మ గురుస్వామి మరియు ఆలయ ప్రధాన అర్చకులు దేవిష్ శర్మ నేతృత్వంలో దేవాలయంలో గణపతి హెూమంతో ప్రారంభమైన పూజా కార్యక్రమాలను, అయ్యప్పస్వామి ఊరేగింపు, పల్లివేట వైభవంగా నిర్వహించారు. గోగుల లక్ష్మి భార్గవి రాణా ప్రతాప్ రెడ్డి దంపతులు తన తండ్రి గోగుల ప్రతాప్ రెడ్డి, సోదరి భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమా దేవి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు గంట రవికుమార్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, వరంగల్ జిడబ్ల్యుఎంసి కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి విగ్రహాన్ని రాణా తలపైన ఎత్తుకొని పల్లివేట ఊరేగింపు ప్రారంభించారు. నర్సంపేట పట్టణంలోని ప్రధాన రహదారులపై ఊరేగింపుగా అయ్యప్ప మాలధారుల నృత్యాలు, మహిళల కోలాటాలు, డప్పు చప్పులతో మున్సిపాలిటీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ గుంటి రజనీ కిషన్ అధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం అవరణలో ఏర్పాటు చేసిన పుంగావనం వద్దకు తీసుకెళ్లారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాణా ప్రతాప్ రెడ్డి అయ్యప్ప స్వామికి సర్వ సైన్యాధ్యక్షుడుగా వ్యవహరించి స్వామివారిని వేటకు తీసుకెళ్లారు. పల్లివేట కార్యక్రమం భక్తిశ్రద్ధలతో అయ్యప్ప నామస్మరణతో నర్సంపేట పట్టణం మారుమ్రోగింది. ఈ కార్యక్రమానికి భారీ ఓంకార నామ జెండాలతో నర్సంపేట పట్టణాన్ని ఆకట్టుకున్నది. పల్లివేట అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ పూజారులు స్వామివారిని నిద్రపుచ్చారు. ఈ సందర్భంగా శ్రీమాన్ బ్రహ్మశ్రీ వెంకటేష్ శర్మ గురుస్వామి మాట్లాడుతూ పల్లివేట, పంబఆరాట్టు మహోత్సవాలు శబరిమలైని తలపించే విధంగా నర్సంపేటలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో హైదవధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని చెప్పారు. అయ్యప్ప మాలాదరణ వలన క్రమశిక్షణ పెరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతున్నట్లు, పంటలు అధికంగా పండాలని పేర్కొన్నారు. ఈ అవకాశం కల్పించిన ఆలయ కమిటీ ట్రస్టుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, ఉపాధ్యక్షులు ఇరుకు కోటేశ్వరరావు, పబ్బా రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, శ్రీరాముల శంకరయ్య, చకిలం కృష్ణమూర్తి, తక్కలపల్లి యుగంధర్ రావు, బండారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు బొద్దుల దివాకర్, వజినపెల్లి శ్రీనివాస్, సహాయ కోశాధికారి అనంతుల రామనారాయణ, ముఖ్య సలహాదారులు దేవునూరి అంజయ్య, మాదారపు చంద్రశేఖర్, వంగేటి గోవర్ధన్, శ్రీరాం ఈశ్వరయ్య, దోమకుంట్ల నందయ్య, దుబ్బా రమేష్, బాల్నే సర్వేశం, చింతల నిరంజన్, బాబురావు, భూపతి లక్ష్మీనారాయణలు, ఆకుల ప్రభాకర్, దొడ్డ వేణు, మల్యాల రాజు, సింగిరికొండ వేణుగోపాల్, రావుల సతీష్, పిన్నం రామనాథం, ఇరుకుల వీరలింగం, శ్రీరాముల కార్తీక్, ప్రచార కమిటీ బాధ్యులు భీరం నాగిరెడ్డి, రాజేంద్రప్రసాద్ రెడ్డి, కందుల శ్రీనివాస్ గౌడ్, మల్యాల వినయ్ కుమార్ గుప్తా, గురుస్వాములు సంజీవరావు, బొట్ల నాగరాజు, యాదగిరి, అనిల్ మహేంద్ర, రాయసాబ్, అంకూస్ గౌడ్,భరత్ కుమార్, భీరం రవీందర్ రెడ్డి, పుల్లూరి కపిల్ స్వామి గౌడ్, ఆలయ సిబ్బంది దేశి రాము, పూల శ్రీదర్, మర్రి రాజు, మున్సిపల్ ఇంఛార్జి కమిషనర్, శనిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, భాజపా రాష్ట్ర, జిల్లా నాయకులు, నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల భాజపా అధ్యక్షులు, నాయకులు, అయ్యప్ప స్వాములు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాంతం లేనివారే - రాద్ధాంతం చేస్తున్నారు

### కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్...




(గద్వాల డిసెంబర్ 8 వుదయం ప్రతినిధి)కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరినామని చెప్పుకునే వారికి ఒక సిద్ధాంతం లేదు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరి రాద్ధాంతం చేయడవే వారి పనిగా వ్యవహరిస్తారని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శెట్టి లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ అయ్యా సిద్ధాంతం లేని నాయకుల్లారా మీరు పార్టీలో చేరింది అభివృద్ధి కోసం కాదని వ్యాపారాల కోసం సంతలో వ్యాపారం చేసే వారిలాగా ఎక్కడ సంతా జరిగితే అక్కడ వ్యాపారం చేసే వారికి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరే మీకు ఎలాంటి తేడా లేదు. కానీ సంతలో వ్యాపారలైన నయం నిజాయితీ వ్యాపారం చేస్తారు. ఇప్పుడు కాంగ్రెస్ సంత జరుగుతుంది.కాబట్టి కాంగ్రెస్ లో చేరినారు రేపు టిఆర్ఎస్ సంత జరుగుతే అక్కడ మీరే ఉంటారని అందుకే మీకు సిద్ధాంతాలు లేవని ఎమ్మెల్యే చేరకముందు సరిత అమ్మ వర్గంలో చేరి ఎమ్మెల్యే ను విమర్శించినది మరచినావా.... కనీసం నీ పక్కన కూర్చున్న వ్యక్తి కండువా అయిన వేసుకున్నాడా ఇదేనా పార్టీపై ప్రేమ ఒకప్పుడు రెండు బంగ్లాలను విమర్శించి ఇప్పుడు అదే వర్గం పంచన చేరడం విడ్డూరం కాదా అయ్యా మీ మాటలకు ప్రజలలో విలువ ఉన్నదా ఒకసారి ఆలోచించండి. నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్లుంది మీ తీరాని లక్ష్మణ్ విమర్శించారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి సద్దనోంపల్లి గోపాల్,కురువ శ్రీనివాసులు,అశోక్,రామాంజనేయులు తదితరులు ఉన్నారు..

## మంచిర్యాల జిల్లాకు నూతనంగా మూడు 108 అంబులెన్సులు




బెల్లంపల్లి, డిసెంబరు08 (వుదయం ప్రతినిధి) ప్రజాపాలన విజయోత్సవాల్లో నిర్వహించిన ఆరోగ్య దినోత్సవ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లాకు నూతనంగా మూడు 108 అంబులెన్స్ లను ప్రభుత్వం కేటాయించినట్లు జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మూడు అంబులెన్స్లను తాండూర్, బీమారం, హాజీపూర్ మండలాలకు, అలాగే మాత శిశు ప్రభుత్వ ఆసుపత్రికి న్యూయెూ నటల్ కేటాయించినట్లు డిఎంహెచ్ఓ తెలిపారు.

## శరీర దానానికి ముందుకు వచ్చిన విశ్రాంత ఉపాధ్యాయ దంపతులు



పెద్దపల్లి నవంబర్ 8(వుదయం ప్రతినిధి)తన పదవీ విరమణ సభలోమరణానంతరం దేహదానం కోసం ముందుకు వచ్చారు ఓ ఉపాధ్యాయుడు. ఇటీవల ఉద్యోగ సంఘాల నేత,విశ్రాంత ఎంఈఓ వీరగోని పెంటయ్య తన సతీమణి లక్ష్మి మృతిచెందగా, ఆమె పార్థివ దేహాన్ని వైద్య విద్యార్థుల కోసం చలి మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థకు అందజేసిన విషయం తెలిసిందే.ఆ స్పూర్తితోనే తాము కూడా మరణానంతరం దేహ దానం చేస్తామని సదరు ఉపాధ్యాయ దంపతులు ప్రకటించారు.పెద్దపల్లి జిల్లా గుర్రంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయుడు నేదునూరి కనకయ్య పదవీ విరమణ కార్యక్రమం ఆదివారం పాఠశాల ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా రేణుక -కనకయ్య దంపతులు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి. శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో శరీరదానానానికి ముందుకు రాగా వారిని ఫౌండేషన్ ప్రతినిధులు శాలువతో సత్కరించి,గ్రీన్ గిఫ్ట్ జ్ఞాపిక అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ సదాశయ ఫౌండేషన్ సభ్యునిగా నేత్ర, అవయవ ,శరీర దాన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే అవకాశం లభించింది అన్నారు.ఈ కార్యక్రమాల స్పూర్తితో మరణానంతరం తమ దంపతులుదేహదానం చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు చెప్పారు.ఆదర్శవంతమైన ఈ నిర్ణయం పట్ల పదవి విరమణ సభకు అతిథులుగా విచ్చేసిన మండల విద్యాధికారులు సురేంద్ర కుమార్ ఆగయ్య జిల్లా టిపిటి ఎఫ్ నాయకులు పోచయ్య, పరుశు రాములు,రాజనర్సు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు జానకి ప్రాథమిక పాఠశాల హెచ్.యం సుమిత్ర,గ్రామ నాయకులు నర్సింహా రెడ్డి, తిరుపతి రెడ్డి, మహేందర్ రెడ్డి, కనుకయ్య చిన్ననాటి స్నేహితులు నర్సయ్య రాజయ్య,ఎర్రన్న , కిష్టయ్య దేహదాన నిర్ణయం తీసుకున్న దంపతులను సత్కరించి, వారి నిర్ణయాన్ని అభినందించి, ధన్యవాదాలు తెలిపారు

## సెంటర్ లైటింగ్ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే జారె





దమ్మపేట (వుదయం ప్రతినిధి): దమ్మపేట మండల కేంద్రంలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేసి మండల ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలన్నారు అనంతరం మారగని రమేష్ - విశాలి దంపతుల కుమార్తె మొదటి పుట్టినరోజు వేడుకకు హాజరై చిన్నారి పూర్ణికా శాన్వి పూర్ణికా శాన్వి ని ఆశీర్వదించారు. తదనంతరం నూతన మసీద్ ప్రారంభోత్సవంలి ముష్టిబండ గ్రామంలో నూతనంగా నిర్మించిన మసీదు ను వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

# ధర్మాగ్రహ దీక్ష గోడ పత్రిక ఆవిష్కరణ...




కుత్బుల్లాపూర్, డిసెంబర్ 8,(వుదయం ప్రతినిధి ),తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మేడ్చల్ జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం బౌరంపేట పాఠశాలలో నిర్వహించారు. అనంతరం ధర్మాగ్రహ దీక్షలో భాగంగా ఈనెల 17న జరిగే ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా గోడ పత్రికను ఉపాధ్యాయులు విడుదల చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్స్, ఉపాధ్యాయులకు రావలసిన నాలుగు డిఏలు వెంటనే విడుదల చేయాలని, పిఆర్సి వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మీనారాయణ, గడప నవీన్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మోడీ గారి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, ఉప్పరి సురేందర్, గోపాల్, వెంకటేష్, వెంకటరమణ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాలు...



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 8,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ప్రజాపాలన సంబరాలలో భాగంగా 126 డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలోని శివనగర్ లో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం కాలనీ వాసుల సి.సి రోడ్స్ అభివృద్ధి కొరకు తెలుపగ అక్కడి రోడ్లను పరిశీలించి సానుకూలంగా స్పందించి త్వరలోనే వారి సమస్యలను పై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, సాంబశివరావు, సంతోష్, రామకృష్ణ, జావిద్, రవీందర్, శ్రీనివాస్ చారి, నాగరాజు, రాఘువేంద్ర, మాధవరావు, కుర్మయ్య, రషీద్ బేగ్, నరేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రత్నకుమారి, రత్నేశ్వరరావు, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, వేణు, అనిత, తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంక్ స్థలాన్ని కాపాడండి...

: ఆకుల సతీష్



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 8,(వుదయం ప్రతినిధి ),సర్వేనెంబర్ 491/బి, నందనవనం కాలనీ, బాచుపల్లి లో 21 గుంటల ప్రభుత్వ భూమిలో కాలనీ బిల్డింగులు నిర్మాణం ప్రారంభమైన దశలో వాటర్ ట్యాంక్ నిర్మించడమే కాకుండా ప్రజా అవసరాలకు వినియోగించారు.ప్రస్తుతం కబ్జాలు ఫోను మిగిలిన దాదాపు 550 గజాల స్థలాన్ని అమ్మకానికి పెట్టడంపై ఎమ్మార్వో కు చరవాణి ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందని ఆకుల సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే ఈ ప్రభుత్వ స్థలన్ని సర్వే చేసి కాపాడి, ప్రభుత్వ భూమి బోర్డు నాటి కాలనీ ప్రజలకు వినియోగించాలని ప్రజలతో కలిసి ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ముఖేష్, అజయ్ కుమార్ రెడ్డి, కృష్ణారెడ్డి, అజయ్ రెడ్డి, కృష్ణారెడ్డి, రఘు రెడ్డి, సురేష్ రాజు,కృష్ణం నాయుడు, కృష్ణ ప్రసాద్,
చరణ్, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 10 నుంచి సీఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాలు

సంగెం, డిసెంబర్08(వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ 2024 క్రీడోత్సవాలు జరగనున్నాయి. ఈ పోటీలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఈ నెల 10 నుంచి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఆదివారం ఎంపీడీవో కె. రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. 10న వాలీబాల్, 11న కబడ్డీ, 12న కోకో, అథ్లెటిక్స్, యోగ క్రీడా పోటీలు నిర్వహించబడును. పోటీల్లో పాల్గొనాలనుకునే హౌత్సాహిక క్రీడాకారులు ఆధార్ కార్డు, వయస్సు ధృవపత్రం తీసుకొని రాగలరు. సంగెం మండలంలోని అన్ని గ్రామాల నుండి క్రీడాకారులు పాల్గొనాలని తెలిపారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని తెలిపారు.

# యువతలోని నైపుణ్యతను వెలికి తీయాలి

-పిఏసి చైర్మన్ అరికపూడి గాంధీ




హైదరాబాద్, డిసెంబర్08వుదయం (ప్రతినిధి): ముకుల్ టైక్వాడో అకాడమీ నీ ప్రారంభించడం ఎంతో సంతోషకరమైన విషయమని పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. ఆదివారం ఆఫీస్ పెట్ డివిజన్ పరిధిలోని గంగారంలో నూతనంగా ఏర్పాటు చేసిన ముకుల్ టైక్వాడో అకాడమీనీ పిఎసి చైర్మన్ అరిగిపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ చక్కటి సదవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. నేటి యువత మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరమని, ఆత్మ రక్షణ కోసం కరాటే మరియు కుంపు, టైక్వాడ్ విద్యలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. చిన్నారుల లో దాగి ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి వారిని ప్రోత్సహించటం ఎంతో అవసరమని ఆయన తెలిపారు. పేదరికం విజయాలకు అడ్డంకి కారాదని యువత క్రీడల పట్ల మమకారంతో అభ్యసించాలని, వారిని తల్లితండ్రులు ప్రోత్సహించాలని ఆయన కోరారు. అందరూ అత్యుత్తమ శిక్షణను పొంది జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని పత కాలు సాధించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథరెడ్డి, బాలింగ్ గౌతమ్ గౌడ్, లక్ష్మారెడ్డి, మోహన్ ముదిరాజ్, శ్రీనివాస నాయక్, జ్ఞానేశ్వర్ భగవత్, రాజు, శ్రీకాంత్, నరేందర్ బల్ల, శ్రవణ్, రవీందర్, వీరేందర్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి డివిజన్లో వైద్య శాలను ప్రారంభించిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా



హైదరాబాద్, డిసెంబర్08వుదయం (ప్రతినిధి): సేవా తత్పరథతో ప్రజలందరికీ వైద్య సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఆదివారం శేర్లింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండా లో నూతనంగా ఏర్పాటుచేసిన స్కై డెంటల్ హాస్పత్రిని స్థానిక కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవతో, అంకిత భావంతో ప్రజలకు సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. వైద్య సేవలు అత్యాధునిక పరికరాలతో సేవలందించడం జరుగుతుందని వాటిని అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక,

సాంకేతిక పరిజ్ఞానంతో ప్రతి హాస్పటల్ ప్రజలకు సేవలు అందించాలని ఆయన కోరారు. ప్రైవేటు వైద్యులు వ్యాపార ధోరణి తగ్గించుకొని తక్కువ ధరలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు. వైద్య రంగంలో వస్తున్న మార్పులను ప్రతి ఒక్కరూ స్వాగతించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ అరుణ్ తేజ, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను సత్వరమే మంజూరు చేయాలి

-పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి
-స్థానికత ఆధారంగా పోస్టింగులు ఇవ్వాలి
-సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు టైం స్కేల్ ఇవ్వాలి
-ఎమ్మెల్సీ ఎన్నికల్లో తపస్ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలి:
-రాష్ట్ర అధ్యక్షులు కాసుగంటి హనుమంతరావు



ధర్మపురి,డిసెంబర్ 08(వుదయం విలేఖరి):చాలా కాలం పాటు పెండింగ్ లో ఉన్న పెండింగ్ డీ.ఏలను పిఆర్సీ వెంటనే అమలు చేయాలని కోరుతూ డిసెంబర్ 17న తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ధర్మదీక్ష చేపట్టనున్నట్టు తపస్ రాష్ట్ర అధ్యక్షులు కాసుగంటి హనుమంతరావు పేర్కొన్నారు .ఆదివారం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రాన్ని సందర్శించిన తర్వాత ధర్మపురి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం నందు హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ డీఏలు పిఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని కోరారు. అదేవిధంగా 317 జీవో ద్వారా నష్టపోయిన ప్రతి ఉద్యోగికి న్యాయం చేయాలని కోరారు. అవసరమైతే సూపర్ న్యూమరి పోస్టులు క్రియేట్ చేసి వారికి పోస్టింగ్ ఆర్డర్లు వారి స్థానికత ఆధారంగా ఇవ్వాలని కోరారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపచేయాలని కోరారు.రాబోవు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తపస్ అభ్యర్థి విజయం కోసం ఉపాధ్యాయ మిత్రులందరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షుడు బండి మహేష్, జిల్లా కార్యదర్శి కాశెట్టి రమేష్ , జిల్లా కార్యవర్గ సభ్యులు శీలం రాజేష్ ,మండల అధ్యక్షు డు కాశెట్టి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కనపర్తి సంతోష్ తపస్ మండల బాధ్యులు గడిపెల్లి కిరణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# మీసేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

ప్రజాపాలన విజయోత్సవాల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్




వరంగల్ వెస్ట్ , డిసెంబర్ 8(వుదయం విలేకరి)మీసేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు.ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా 8వ రోజు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విజయోత్సవాలు నిర్వహిస్తున్న తరుణంలో ఆదివారం వరంగల్ మీ సేవా ఆధ్వర్యంలో పోచమ్మ మైదానం నుండి ఎం జి ఎం వరకు నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా ప్రభుత్వ, ప్రైవేటుకు చెందిన వందలాది మందికి మీసేవా కేంద్రాల ద్వారా రెవెన్యూ శాఖ 250కు పైగా అందిస్తున్న సేవలను ప్రజలు, రైతులు, విద్యార్థులు వినియోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిల్లా యువజన క్రీడల అధికారి సత్య వాణి, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజ్ కుమార్, మీసేవా, ఈ సేవా ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే (ఐజేయూ) కరీంనగర్ జిల్లా శాఖ ఎన్నికలకు భారీగా నామినేషన్లు - వివిధ పదవులకు 99 మంది అభ్యర్థుల నామినేషన్లు దాఖలు



కరీంనగర్,డిసెంబర్8(వుదయం ప్రతినిధి) కరీంనగర్: ఈనెల 11వ తేదీన జరగనున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) కరీంనగర్ జిల్లా శాఖ ఎన్నికల్లో వివిధ పదవులకు పోటీ చేసేందుకు పెద్ద ఎత్తున 99 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఆదివారం కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో నామినేషన్ల పర్వం ప్రారంభం అయ్యింది. అధ్యక్ష స్థానానికి ఏడుగురు, కార్యదర్శి స్థానానికి ఏడుగురు, 3 ఉపాధ్యక్ష స్థానాలకు 17 మంది, సహాయ కార్యదర్శి 3 స్థానాలకు 18 మంది, కోశాధికారి స్థానానికి ఐదుగురు అభ్యర్థులు, జిల్లా కార్యవర్గ సభ్యులు 16 స్థానాలకు 45 నామినేషన్లు దాఖలయ్యాయని ఎన్నికల అధికారి బుర్ర సంపత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ 8వ తేదీ సాయంత్రం నామినేషన్ల పర్వం ముగిసిందని తెలిపారు. 9వ తేదీన ఉదయం పదిగంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నామినేషన్ పత్రాల పరిశీలన ఉంటుందని, మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామిషర్ల ఉపసంహారణకు గడువు విధించామని తెలిపారు. ఈ ఎన్నికకు సంబంధించి మొత్తం పోస్టులకు ఏకగ్రీవం కానట్లయితే 11వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు శ్రీ తాపాల లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం ఫంక్షన్ హాల్ ఎల్ఎండి కాలనీలో పోలింగ్ జరగనున్నదని తెలిపారు. పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలను వెల్లడిస్తామని తెలిపారు. ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు, జిల్లా అడహాక్ కమిటీ కన్వీనర్ నగునూరి శేఖర్ నామినేషన్ల ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ ఎన్నికలకు సహాయ అధికారులుగా ఎలగందుల రవీందర్, దూలూరి జగన్మోహన్ వ్యవహరించారు.

# పోడు భూముల రైతులకు పట్టాలు ఇప్పించాలని ఎమ్మెల్యే దొంతికి వినతిపత్రం.

మాజీ ఎంపీటీసీ, గ్రామ పార్టీ అధ్యక్షుడు.



ఖానాపురం డిసెంబర్ 8 వుదయం ప్రతినిధి.మండలంలోని మంగళవారిపేట గ్రామానికి చెందిన రైతులు గత 70, 80 సంవత్సరాలుగా పోడు భూములను సాగు చేసుకుని జీవనం సాగిస్తూ కాలం వెళ్లదీసుకుంటూ వస్తున్నామని సాగు చేసుకుంటున్న రైతుల పేర్ల మీద పట్టాలు లేకపోవడంతో ప్రభుత్వం నుంచి వచ్చే ఏ ఒక్క రాయితీ కూడా మాకు చెందకుండా పోతున్నాయని రైతుల పక్షాన ఆవేదన వ్యక్తం చేస్తూ తక్షణమే మా రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పోడు భూములను నమ్ముకుని సాగు చేసుకుంటున్నా రైతులకు పట్టాలు ఇప్పించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని రైతులతో కలిసి వినతి పత్రం అందజేసినట్లు మాజీ ఎంపీటీసీ మూడు ఫూల్ సింగ్, గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మగాని నవీన్ గౌడ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో రైతులు నాయకులు పులిగిల్ల నాగరాజు,మచ్చ వెంకన్న,రాగం మల్లేష్,ఎద్దు కుమారస్వామి, బైరు సునీల్, బాధవత్ నరేష్,కట్ల లింగయ్య, షేక్ సిద్దప్ప,కావటి యాకేష్, బొచ్చు రాజు, కేతం పెద్ద రాజు, సోమనాధం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం




సంగారెడ్డి జిల్లా( డిసెంబర్ 8) వుదయం దినపత్రిక జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ కవేలి జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు హాజ్రా బేగం కు ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మహమ్మద్ జాకీర్ హుస్సేన్, ప్రధాన ఉపాధ్యాయురాలు అల్జీవత్ రాణి ఉపాధ్యాయురాలు హాజ్రా బేగం కు, విద్యార్థి మాస్టర్ మహమ్మద్ ముస్తఫా కి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఇన్స్పైర్ సైన్స్ అవార్డును గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయి మరియు రాష్ట్రస్థాయిలో ఎస్ సి ఈ ఆర్ టి కార్యాలయం ద్వారా ఎన్ఐటి వరంగల్ లో జరిగిన విజ్ఞానమేలలో వీరిని జాతీయస్థాయికి ఢిల్లీ పంపడం జరిగిందని తెలిపారు. అనంతరం మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థుల వినూతన కార్యక్రమానికి మరియు విజ్ఞానాన్ని విద్య రంగంలో తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాకేష్, శ్రీనివాస్, అశోక్, ఇలియాజ్ అహ్మద్, అబ్దుల్ హై, మహమ్మద్ రజియోద్దీన్, ఉజ్వల, సంగీత, బాబురావు, సురేఖ పాల్గొన్నారు. అనంతరం అవార్డు గ్రహీత హాజ్రా బేగం, మాస్టర్ మహమ్మద్ ముస్తఫా లను సన్మానించారు.

# దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం

**పేదవాడి సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం**

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**








మహబూబాబాద్ జిల్లా,డిసెంబర్ 08(వుదయం ప్రతినిధి ):ఆదివారం లిరాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్,లి లతో కలిసి మరిపెడ మండలం కేంద్రంలో అమృత్ పథకం నిధుల క్రింద, అంచనా రూ. 25.58 కోట్లు, మహిళ సాధికారిక ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభోత్సవం, మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ అంచనా ఐదు లక్షలు, అబ్బాయపాలెం లో అంగన్వాడి మోడల్ కేంద్రం ప్రారంభం యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం, కురవి మండలం కందికొండ లో సుమారు 125 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా పాఠశాలల భవన సముదాయం నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రైతు రుణమాఫీ,రైతుబంధు, పథకాలు అమలు చేస్తూ రాష్ట్రంలో పండిన ప్రతి గింజ ధాన్యం కొనుగోలు చేస్తూ సన్న రకాలకు 500 బోనస్ తో పాటు రైతులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యం సంబంధించి 24 గంటల లోపే రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. పేదవారి కలలను నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టి 5 లక్షల రుణం సదుపాయం కల్పిస్తూ ప్రతి ఒకరికి సొంతింటి కలను సాకారం సహకారం చేస్తుందని అందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.ఐటీడీఏ, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. పేద కుటుంబంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థినీ విద్యార్థుల కు కార్పొరేట్ స్థాయిలో విద్యా బోధనలు అందించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం చేపట్టిందని అందులో భాగంగానే ఈరోజు కందికొండ గ్రామంలో సుమారు 125 కోట్ల వ్యయంతో అత్యాధునిక వసతులతో పాఠశాలల సముదాయం నిర్మించడం జరుగుతుందని అన్నారు.సర్వ మతాలు, కులాలకు అతీతంగా అత్యున్నత ప్రమాణాలతో విద్యా బోధనలు అందించడం కోసం ప్రత్యేక నిధులు కేటాయించదన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యం, అభివృద్ధి సంక్షేమ పథకాలలో ఎలాంటి జాప్యం లేకుండా నేరుగా పనులు చేయడం జరుగుతుంది అన్నారు.రైతు సంక్షేమం, మహిళా సాధికారిక, ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్ల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉచిత బస్సు సర్వీసు, పేద విద్యార్థులకు భారం కాకుండా మెస్ చార్జీలు పెంచడం, క్షేత్రస్థాయిలో గ్రామీణ పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. సంవత్సర కాలంలో ప్రభుత్వం అనేక పథకాల అమలు చేస్తుదన్నారు.ఈ కార్యక్రమంలో లిజిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ రెవెన్యూ కే.వీర బ్రహ్మచారి,లి అన్ని విభాగాల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ రైతులకు వెంటనే మాఫీ చేయాలి

**తెలంగాణ రైతు సంఘం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు**




నాగర్ కర్నూల్ డిసెంబర్ 08(వుదయం ప్రతినిధి) సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ రైతులకు వెంటనే మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు సి బాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది అనంతరం ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి నేటికీ నాలుగు విడతల్లో దాదాపుగా 21 వేల కోట్లు మాఫీ చేశారని మిగతా 20 లక్షల మందికి దాదాపుగా 11 వేల కోట్ల రూపాయలు మాఫీ చేయాల్సి ఉందని ఆయన అన్నారు వివిధ సాంకేతిక కారణాలతో మాఫీ కానటువంటి రైతులు చిన్న సన్నకారు పేద దళిత గిరిజన బలహీన వర్గాల వారు ఎక్కువగా ఉన్నారని రాజాపూర్ గ్రామానికి చెందిన చికిరాల చెన్నయ్య అనే రైతుకు లక్ష 60 వేల రూపాయలు మాఫీ రావాల్సి ఉండగా రెండో విడతలో ఒక్క రూపాయి మాత్రమే మాఫీ అయిందని ఆయన అన్నారు కొందరి ఆధార్ కార్డులు ఇంకొకరికి లింకు అయ్యాయని రేషన్ కార్డులో పేరు తప్పుగా ఉందని పట్టాదారు పాస్ బుక్ లో బ్యాంక్ అకౌంట్లో పేరు తేడా ఉందని రకరకాల సాంకేతిక కారణాలతో మాఫీ అందక రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నా రూ మాఫీ కానీ చాలామంది రైతులు మండల వ్యవసాయ అధికారులకు గ్రీవెన్స్ లో దరఖాస్తులు చేసుకున్న నేటికీ మాఫీ కాలేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ వ్యవసాయ అధికారులు చొరవ తీసుకొని అన్ని రకాల సాంకేతిక కారణాలు సరిచేసి వెంటనే అర్హత ఉన్న ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతు భరోసా అందక రైతులు ప్రైవేటు వ్యాపారస్తు దగ్గరికి వెళ్లి అధిక వడ్డీలకు తెచ్చుకుంటున్నారని వెంటనే వానాకాలం యాసంగి రెండు సీజన్లకు సంబంధించి రైతు భరోసా వెంటనే అకౌంట్లో వేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మాఫీ అయినటువంటి రైతులకు బ్యాంకర్లు వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారంగా రుణాలు అందుకోవాలని రిజర్వ్ బ్యాంకు తాజా నివేదిక ప్రకారంగా ఎలాంనుటి తనకా లేకుండా రెండు లక్షల వరకు పంట రుణాలు ఇవ్వాలని రిజర్వ్ బ్యాంకు నిబంధనలు అమలు చేయాలని ఆయన బ్యాంకు అధికారులను కోరారు సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వి వెంకటేష్ బాలరాజు నాయకులు సత్యం శివరాములు తదితరులు పాల్గొన్నారు

## జహీరాబాద్ గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్



సంగారెడ్డి జిల్లా (డిసెంబర్ 8) వుదయం దినపత్రిక జహీరాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జి అంజయ్య ఆదివారం సాయంత్రం జహీరాబాద్ గ్రంథాలయ్యాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రంథాలయాల్లోని పుస్తకాలను పరిశీలించి, పాఠకులతో మాట్లాడి కావాల్సిన పుస్తకాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ త్వరలోనే జిల్లాలోని గ్రంథాలయాల్లో మేల్కొన్న సమస్యలను పరిష్కరించి సకల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తాన్నారు. పోటీ పరీక్షలలో గ్రంథాలయాలను యువతి యువకులు వినియోగించుకోవాలని సూచించారు. గ్రంథాలయాలలో అన్ని ఉచితంగా లభిస్తాయి కాబట్టి పేద విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కు శుభాకాంక్షలు తెలిపిన మధుకర్ పటేల్.



. (వుదయంప్రతినిది)కామారెడ్డి మద్నూర్ నూతనంగా మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన పరమేష్ పటేల్ గారికి మొఘ గ్రామానికి చెందిన మధుకర్ పటేల్ శుభాకాంక్షలు తెలుపుతూ స్వట్లు తినిపించారు..

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధ సాధన కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ధర్మ యుద్ధం..

**డిసెంబర్ 21నమాదిగల ధర్మయుద్ధ మహాసభ విజయవంతం చేయండి..**

**మంద కుమార్ మాదిగ**
**ంఎస్పి జాతీయ నేత ,**
**వేల్పుల సూరన్న మున్నూరు కాపు**
**ఎమ్మెస్పి జాతీయ నేత ,**
**బొడ్డు దయాకర్ మాదిగ**
**ఎమ్మార్పీఎస్ మాజీ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు.**





ఎల్కతుర్తి డిసెంబర్ 8(వుదయం ప్రతి నిది) ఆదివారం రోజున ఎల్కతుర్తి మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం అంబాల సంపత్ మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా ఎంఎస్పి జాతీయ నేతలు మంద కుమార్ మాదిగ , వేల్పుల సూరన్న కాపు , బొడ్డు దయాకర్ మాదిగలు హాజరై మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తారీఖున సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తూ నిండు అసెంబ్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత ఏబిసిడి వర్గీకరణ అమలు చేసే బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది అవసరమైతే ప్రత్యేకంగా ఆర్డినెన్స్ తీసుకొచ్చి వర్గీకరణ చేస్తామని అసెంబ్లీలో చెప్పడం జరిగింది. నాలుగు నెలలు గడిచినా కూడాఎస్సీ వర్గీకరణ గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడక పోవడం మాదిగ జాతిపై చిత్తశుద్ధి లేదని నిదర్శనంగా రేవంత్ రెడ్డి సర్కారు కపట ప్రేమ చూపిస్తుంది. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అతిపెద్ద పోరాటానికి శ్రీకారం చుడుదామని రేవంత్ రెడ్డి సర్కార్ పైన యుద్ధం చేస్తాం ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం. రానున్న రోజులలో ప్రతి గ్రామ గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ . పునర్నిర్మాణం చేసి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కేంద్రంగా. లక్షలాది మాదిగల ధర్మయుద్ధ మహాసభ నిర్వహిస్తామని తెలిపారు.అనంతరం ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల కమిటీని నియమించడం జరిగింది ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా ఈరా రమేష్ మాదిగ ప్రధాన కార్యదర్శి అనిల్ మాదిగ ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ కార్యదర్శి ఎల్తూరి సురేష్ మాదిగ ఎంఎస్ఎఫ్ మండల కన్వీనర్ గొల్లమందల చరణ్ మాదిగఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అంబాల రవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాలలో 14 కోట్ల 31 లక్షల రూపాయలు జమ

**జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**



మంచిర్యాల జిల్లా డిసెంబర్08(వుదయం ప్రతినిధి): ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 315 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 14 కోట్ల 31 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో నమోదు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 315కొనుగోలు కేంద్రాల ద్వారా 13 వేల 380 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఇందులో 2 వేల 23 మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం ఉందని, సంబంధిత 936 మంది రైతుల ఖాతాలలో 14 కోట్ల 31 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 14 రైస్ మిల్లులకు సి.ఎం.ఆర్. అనుమతులు జారీ చేయడం జరిగిందని, అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా అవసరమైన జాగ్రత్తలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

# ప్రారంభోత్సవ వేడుకను విజయవంతం చేద్దాం...

**: ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ.**




కుత్బుల్లాపూర్, డిసెంబర్ 8,(వుదయం ప్రతినిధి ),మల్కాజిగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని గండి మైసమ్మలోని తెలంగాణ భవన్ లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన జిహెచ్ఎంసి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, కొంపల్లి – దుండిగల్ మున్సిపాలిటీ లకు చెందిన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా మేడ్చల్ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవంతో పాటు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేపట్టనున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేసే బాధ్యత ప్రతీ నాయకుడు, కార్యకర్తపై ఉన్నదని, ఈ వేడుకలో భారీ సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.



బిచ్కుంద వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవం..కామారెడ్డి బిచ్కుంద మండలం వాజీద్ నగర్ గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ గారు హాజరయ్యారుఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారిని పార్టీ నాయకులు శాలువాతో సన్మానించారుఅనంతరం బిచ్కుంద వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దొడ్ల కవిత ప్రభాకర్ రెడ్డి గారు గారు, వైస్ చైర్మన్ కొంగల శంకర్ గారు మరియు డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేశారు..ప్రమాణస్వీకారం చేసిన నూతన కమిటీని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు అభినందిస్తూ శుభాకాంక్షలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు,ప్రజలు మరియు పార్టీ కుటుంబ పాల్గొన్నారు..

## అంబులెన్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే.



(వుదయంప్రతినిది)కామారెడ్డి మద్నూర్ ప్రభుత్వ ఆసుపత్రి లో ఆదివారం సాయంత్రం 108 అంబులెన్సు ను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు ప్రారంభించారు మద్నూర్ మారుమూల ప్రాంతం ఉండడంతో ప్రజాల సోవకార్యం కోసం అందుబాటులో తీసుకొచ్చారు ప్రతి ఒకరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఇటి కార్యక్రమం లో ధరస్ సాయిలు సొసైటీ ఛైర్మెన్ శ్రీను పటేల్ హన్మాండ్లు స్వామి గడం లక్ష్మన్ గోపి బాలు యాదవ్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మస్జిద్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మహమ్మద్ తన్వీర్







సంగారెడ్డి జిల్లా (డిసెంబర్ 8) వుదయం దినపత్రిక జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలం కుప్పా నగర్ గ్రామంలో ఆదివారం మస్జిద్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ టిజిఐడిసి చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ పాల్గొన్నారు. అనంతరం వారు నూతనంగా మస్జీద్ నిర్మించిన మహమ్మద్ రహీముద్దీన్ అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అల్లా దయతో వారితోపాటు ముస్లిం మత పెద్దలు, మాజీ సర్పంచ్ ముల్తాని, ఖేజార్ ఖాన్, మొహమ్మద్ ఎక్బాల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం గడ్డ కాంగ్రెస్ అడ్డా గుర్తుంచుకోండి...



పినపాక నియోజకవర్గం డిసెంబర్08 (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజిక వర్గంలో. నీకు రాజకీయ బిక్ష పెట్టింది కాంగ్రెస్ పాకాంగ్రెస్ని విమర్శించే అర్హత నీకు లేదు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం. కాంగ్రెస్ పార్టీ మోసాల పార్టీ అని బి. ఆర్. యస్. పార్టీ మాజీమ్మెల్యేజీరేగా కాంతారావు 12 మాసాలు దాక మీరు చెప్పిన విద్య కదా 2018లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిన్ను గెలిపిస్తే మోసం చేసి బిఆర్ఎస్ పార్టీలో కి మారావు కదా మీరు చేసింది సంసారం మేం చేసింది వ్యభిచారమా మీరు కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే తిరిగి మీ ముఖం మీదనే నాలుగు వేళ్ళు చూపుతాయని గుర్తుంచ ుకోవాలన్నారు. ఆంధ్ర పాలకుల మాటలు నమ్మి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మోసం చేసింది మీరు కాదా కాంగ్రెస్ పార్టీని మోసం చేసినందుకు 2023లో మిమ్ములను ఓడించడం జరిగింది. ఈ రోజున మా ఎమ్మెల్యే పాయం చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేక మాట్లాడుతున్నారు. పాయం అభివృద్ధి కార్యక్రమాల్లో దూసుకుపోతున్నారు. పినపాక నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ 2023 సంవత్సరంలో 35 వేల మెజారిటీ సాధించడం జరిగింది. నేను సవాల్ చేస్తున్నా వచ్చే 2029 ఎలక్షన్ లో మా ఎమ్మెల్యే పాయంని 70000 మెజారిటీతో గెలిపించడం జరుగుతుంది. పినపాక నియోజకవర్గం గడ్డ కాంగ్రెస్ అడ్డా గుర్తుంచుకోండి...ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె మదర్ సాహెబ్, ఎక్స్ సర్పంచ్ గొగ్గల్ నాగేశ్వరరావు, తోలెం అర్జున్, మాడె రామనాథం, మాడె పాపారావు, ఎట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం





దమ్మపేట డిసెంబర్08 (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా వాసం రాణి వైస్ చైర్మన్ గా కణితి సత్యనారాయణ నూతనంగా నియమితులైన డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవం దమ్మపేట మార్కెట్ యార్డులో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించబడింది ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికైనవారు వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు అందరినీ సమిష్టిగా కలుపుకుపోతూ రైతులకు అసౌకర్యం లేకుండా సదుపాయాలు కల్పించి వారి మన్ననలు పొందాలన్నారు

ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ అధికారి నరేందర్, దమ్మపేట మార్కెట్ కమిటీ కార్యదర్శి రాములు నాయక్, మార్కెట్ కమిటీ సిబ్బంది, ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పింగళి కళాశాల డిగ్రీ మూడు, ఐదు సెమిస్టర్ ఫలితాలు విడుదల!

## – ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమౌళి



హనుమకొండ, డిసెంబర్ 08(వుదయం జిల్లా ప్రతినిధి) : స్థానిక వడ్డేపల్లి లో గల పింగళి ప్రభుత్వ మహిళ కళాశాల ( అటానమస్ )నందు 2024- 25 విద్యా సంవత్సరం డిగ్రీ రెండవ సంవత్సరము మూడవ సెమిస్టర్ మరియు మూడవ సంవత్సరం ఐదవ మిస్టర్ యొక్క పరీక్షల రిజల్ట్స్ విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలియజేసినాడు .పింగళి కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరమునకు గాను బీఏ, బీకాం ,బీఎస్సీ, మూడవ మరియు ఐదవ సెమిస్టర్ , పరీక్షల ఫలితాలను ఈరోజు అనగా 7.12.2024 శనివారం సాయంత్రం కాకతీయ యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కట్ల రాజేందర్ విడుదల చేశారు. కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయంలో ప్రిన్సిపల్ ఆచార్య చంద్రమౌళి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ పరీక్షలకు రెండవ సంవత్సరము మూడవ సెమిస్టర్ లో 73% మూడవ సంవత్సరము ఐదవ సెమిస్టర్ లో 82.5 % ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ రాష్ట్రంలోని అన్ని కళాశాల కన్నా ముందే రిజల్ట్సు విడుదల చేసింది.బీఏ బీకాం బీఎస్సీ సెమిస్టర్ల విభాగాల వారీగా విభాగాల వారీగా మొత్తం మూడవ సెమిస్టర్ లో 458 గాను 453మంది పరీక్ష రాయగా 332 మంది (73.29%) ఉత్తీర్ణత సాధించారు.మూడవ సంవత్సరం ఐదవ సెమిస్టర్ లో 412 మంది పరీక్ష రాయగా 340 మంది( 82.52%)ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ కంట్రోలర్ ప్రొఫెసర్ కట్ల రాజేందర్ ఎగ్జామినేషన్ యొక్క రిజల్ట్స్ ను క్యూఆర్ కోడ్ విధానంలో విడుదల చేస్తూ కళాశాలలో అమ్మాయిలే చదవడం ద్వారా మంచి రిజల్ట్స్ వచ్చినాయని, తెలిపినారు.ప్రభుత్వ పింగిలి మహిళా (అటానమస్ ) కళాశాలలో అనుభవజ్ఞులైన మంచి అర్హత కలిగి ఉన్న అధ్యాపకులు ఉన్నందున విద్యార్థుల యొక్క ఫలితాలు ఉన్నతంగా వచ్చినాయని తెలుపుతూ అధ్యాపకులను అభినందించినాడు ,. ఇంటర్మీడియట్ను పూర్తి చేసుకున్న మరియు పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులు పింగిలి కళాశాలలో ఎక్కువ మంది జాయిన్ అయి తమ ఉన్నత విద్యను పూర్తి చేసుకోవాల్సిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో కేయూ పరీక్షలు విభాగం అధికారి ఆచార్య కట్ల రాజేందర్, కళాశాల పరీక్షల విభాగం అధికారి డాక్టర్ సుహాసిని, అడిషనల్ కంట్రోలర్స్ డాక్టర్ కొలిపాక శ్రీనివాస్, డాక్టర్ రాజిరెడ్డి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. సుహాసిని, అకాడమీ అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ అరుణ, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ మమత, మధు, డాక్టర్ పద్మ, డాక్టర్ లకన్ సింగ్, పిడి సుజాత, డాక్టర్ సువర్ణ, ఎప్సీబా, వివిధ విభాగాల అధిపతులు , కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పారా త్రో బాల్ లో సత్తా చాటిన రమాదేవి దేశం నుంచి ప్రాతినిధ్యం వహించి గోల్డ్ మెడల్ కైవసం







సంగెం డిసెంబర్08 (వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా సంగెం మండలం లోని చింతలపల్లి గ్రామానికి చెందిన దామెరుప్పుల వరలక్ష్మి వీరమల్లు దంపతులకు మొదటి సంతానం దామెరుప్పుల రమాదేవి, శ్రీలత, దేవేందర్, శోభారాణి, నలుగురు సంతానం, దామెరుప్పుల రమాదేవి, పేదరికం, అవయవ లోపము ప్రతిభకు అడ్డు రావని నిరూపించారు. కాంబోడియా దేశంలో జరుగుతున్న పారా త్రో బాల్ పోటీలలో శుక్రవారం బంగారు పతకం సాధించింది. కాంబోడియా దేశంలోని నేషనల్ పారాలింపిక్ కమిషన్ డిసెంబర్ 5, 6 తేదీలలో నిర్వహించిన ఈ పోటీలలో సంగెం మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన దామెరుప్పుల రమాదేవి భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించింది. ఈ పోటీలలో బంగారు పతకం సాధించింది. దీంతో చింతలపల్లి గ్రామంతో పాటు సంగెం మండల వాసులందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సెర్ప్ సిసి, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ బొజ్జ సురేశ్ మాట్లాడుతూ రమాదేవి చిన్నతనంలో పోలియో బారిన పడ్డది, ఆరు నెలల వయస్సు ఉన్నప్పుడు జ్వరం వచ్చిన తర్వాత నుంచి కాళ్లు చచ్చుపడిపోయాయని అమ్మ నాన్న చెప్పారు, వైకల్యాన్ని చదువు ఒకటే భర్తీ చేయగలదని తల్లిదండ్రులు ప్రోత్సహించారు,

చిన్నతనం నుంచి చదువుపై మక్కువ పెంచుకుంది, క్రీడలు అంటే ఇష్టం చిన్నతనంలో పోలియోతో కాళ్లు చచ్చు పడిపోయిన అందరిలా ఆడుకోవడం సాధ్యం కాదని విధివికరించిన.. అడుగు తీసి అడుగు వేయలేని స్థితిలో ఉన్న.. పరిస్థితులను ఎదురొడితో తన చక్రాల కుర్చీలో పాదం కల్ప లేకున్నా జీవితంలో గెలవాలనే తపనతో బంగారు పతకాన్ని సాధించి దామెరుప్పుల రమాదేవి ఆమె అవకాశాలు ఎప్పుడూ అందరికీ అందిరావు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం గొప్ప లక్షణం.ఎందుకు పుట్టానా అనుకున్నది కంటే ఇలాంటి కూతుర్నే కనాలిరా, పరిస్థితులు, ప్రతికూలతలు నిత్యం సవాళ్లు ఎగురుతున్న, ఆసక్తి ఉంటే నిన్ను ఏ శక్తి ఆపలేదని నిరుపించింది, అనేకమైన సాధించిన వ్యక్తుల గురించి, కథలు, ప్రోత్సహిస్తూ,మోటివేషన్ చేస్తూ, ప్రేరణ చేస్తూ తన కౌన్సిలింగ్ ద్వారా భారత దేశానికి పేరు తీసుకొచ్చినందుకు రమాదేవి మరియు తన టీమ్ కు శుభాకాంక్షలు ,దేశం గర్వపడేలా చేసిందని హర్షం వ్యక్తం చేశారు.దామెరుప్పుల రమాదేవి 1నుండి 7వ తరగతి వరకు చింతలపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివింది, 8 నుండి 10వ తరగతి వరకు హై స్కూల్ సంగెం నందు చదివింది, ప్రభుత్వ జూనియర్ కళాశాల సంగెం హెచ్ ఈ సి గ్రూపు చదివింది, కాకతీయ యూనివర్సిటీలో బిఎ, పీజీ, పీ హెచ్ డి హ్యూమన్ రీసెర్చ్ మేనేజ్ మేట్ హెచ్ ఆర్ ఎం చదువుతున్నది, వ్యవసాయ కుటుంబం కావడంతో దామెరుప్పుల రమాదేవి, కంబోడియా వెళ్లడం భారంగా మారింది ఏ విషయం పై పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆర్థిక సహాయం చేసినారు, ఎర్రబెల్లి రేణుక, దాతలు ముందుకు వచ్చి ఆర్థిక ఇబ్బందులు తీరడంతో కంబోడియా దేశానికి వెళ్లి బంగారు పతకం సాధించారు.

# ఊరుకొండ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి





ఊర్కొండ డిసెంబర్08 (వుదయం ప్రతినిధి): పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి పేద ప్రజల కోసం అంబులెన్స్ ప్రారంభించారు

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ముచ్చర్లపల్లిలో 53.4 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డు పనులకు.రాచాలపల్లి లో 2 కోట్ల నిధులతో వేస్తున్న %దీ% రోడ్డు పనులకు.జాకినాలపల్లి లో 4 కోట్ల 50 లక్షలతో నిర్మిస్తున్న.కొత్త ట్యాంక్ పనులకు అలాగే 17.8 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డు పనులకు.గుండ్లగుంటపల్లిలో 12 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడి భవన నిర్మాణానికి.ఇప్పపాడ్ లో 17.8 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిఎమ్మెల్యే మాట్లాడుతూగత ఎలక్షన్లో ఇచ్చిన మాట ప్రకారం జకినాలపల్లి గ్రామంలోని తుర్కచెరువుకి 5 కోట్ల 74 లక్షలతో ఆయకట్ట నిర్మాణానికి నిధులు సాంక్షన్ చేయించానని అన్నారు. అలాగే సీసీ రోడ్డు పనులకు 17.8 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు త్వరలోనే 20 లక్షల నిధులు మంజూరు చేసి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈరోజు ఊర్కొండ మండలంలో ముచ్చర్లపల్లిలో సీసీ రోడ్డు పనులకు 54.3 లక్షలు, రాచాలపల్లిలో %దీ% రోడ్డు పనులకు 2 కోట్లు, గుండ్లగుంటపల్లిలో అంగన్వాడి భవన నిర్మాణానికి 12 లక్షలు, ఇప్పపాడ్ లో సీసీ రోడ్డు పనులకు 17.8 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశామన్నారు.గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత కరెంటు మండలంలోని లబ్ధిదారులకు జూన్ నుండి నవంబర్ వరకు 4732 మంది మొత్తంగా 39 లక్షలు బిల్లును ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. జడ్చర్ల నియోజకవర్గంలో జూన్ నుంచి నవంబర్ వరకు 200 ఉచిత యూనిట్ల కరెంటు ఇప్పటివరకు 54,328 మంది లబ్ధిదారుల మొత్తంగా 8.65 కోట్ల బిల్లును ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. రైతు రుణమాఫీ జడ్చర్ల నియోజకవర్గంలోని 31,544 మందికి మొత్తంగా 259 కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో మాజీ ఎమ్మెల్యే మొత్తంగా రోడ్ల నిమిత్తం పదేళ్లలో 93 కోట్లు తీసుకొస్తే, నేను మొదటి సంవత్సరంలోనే 153 కోట్లు తీసుకొచ్చానని తెలిపారు. ఈ విధంగా మొదటి సంవత్సరంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని అన్నారు. మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను త్వరలోనే ప్రారంభం అవుతాయని హామీ ఇచ్చి శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో. రాష్ట్ర. జిల్లా. మండల. గ్రామ నాయకులు. మండల అధ్యక్షుడు. ఉపాధ్యక్షుడు. కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీలు. సర్పంచులు.వార్డ్ మెంబర్స్ పాల్గొన్నారు

# కెరీర్ గైడెన్స్ ఆధ్వర్యంలో మైగామైండ్ శిక్షణ






హనుమకొండ, డిసెంబర్ 08(వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల అటానమస్ వడ్డేపల్లి, హనుమకొండ నందు కెరీర్ గైడెన్స్ ఆధ్వర్యంలో మైగామైండ్ శిక్షణ సంస్థ వారిచే డిగ్రీ తృతీయ సంవత్సరపు లైఫ్ సైన్సు (35) , బి.ఏ.(06) , బి. కామ్(45) బిఎస్సి ఫిజికల్ సైన్స్ (18) విద్యార్థినులకు మెడికెల్ కోడింగ్, వెబ్ టెక్నాలజిస్ పైథాన్ కు సంబందించి 45 రోజుల ఉచిత శిక్షణ కోసం ఎంపిక చేసుకోవటం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథి మైగామైండ్ టెక్నికల్ డైరెక్టర్ కన్నబాబు మాట్లాడుతూ ఈరోజుల్లో నైపుణ్యం ఉన్నవారే ఉద్యోగాలలో నిలబడుతున్నారు. ఉద్యోగం సంపాదించడం తేలిక అయింది కానీ నిలబెట్టుకోవడం కష్టమైంది. డిగ్రీతో పాటు ఎవరైతే అదనపు నైపుణ్యాలను నేర్చుకుంటారో వారికి ఇప్పుడు అవకాశాలు కోకొల్లలు. ఆ అవకాశాలు అంది పుచ్చుకునే నైపుణ్యాలను నేర్పించి ఉద్యోగ అవకాశాలను కల్పించటమే ఈ సంస్థ ముఖ్యోద్దేశం అని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ . ప్రొ. బి. చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థినులు ఇలాంటి అవకాశాలు అందిపుచ్చుకుని, కళాశాల వదిలి వెళ్ళేసరికి వారి చేతిలో డిగ్రీ పట్టాతో పాటు ఉజ్యోగం కూడా ఉండాలి అన్నారు. ఇది వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడటమే కాకుండా వారి తల్లిదండ్రుల ఆకాంక్ష లను నెరవేర్చినవారు అవుతారని అన్నారు. కార్యక్రమంలో కళాశాల , వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, కెరీర్ గైడెన్స్ కన్వీనర్ డా. జె. లకన్ సింగ్ , మహిళా సాధికారత కమిటి కోఆర్డినేటర్ డా. పి. అరుణ, జె కె సి కోఆర్డినేటర్ డా. పి. డి. సుజాత మరియు డా. రేణుక పాల్గొన్నారు.

# జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ ముస్తాక్ నేహాల్.!



హనుమకొండ, డిసెంబర్ 08(వుదయం జిల్లా ప్రతినిధి) : హన్మకొండ 58 వ డివిజన్ చెందిన మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయినారు. మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ గతంలో డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, యూత్ కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ అసెంబ్లీ కార్యదర్శిగా పనిచేసారు. ప్రస్తుతం టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి మరియు వరంగల్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్చార్జిగా పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో నాకు సహకరించిన వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డికి పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు సోషల్ మీడియా వారియర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు టౌన్, డిసెంబర్08 (వుదయం ప్రతినిధి): పటాన్చెరు ప్రఖండలోని మంజీరా రామలింగేశ్వర మందిరంలో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీర ధర్మజ పీఠ స్వామివారు వక్తగా హాజరయ్యి హిందువుల్లో చైతన్యం కోసం ఉపదేశాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ, బజరంగ్ దళ్ జిల్లా సహ సంయోజక్ మనోజ్, ప్రఖండా ప్రాముఖ్ శిరీష్, సహ ప్రాముఖ్ సూరజ్, బండ్లగుడ ప్రాముఖ్ రాకేష్, విద్యార్థి విభాగ్ అక్షయ్, గోపి, గోరక్ష సాయి తేజ, బజరంగ్ దళ్ కమిటీ సభ్యులతో పాటు శేషాద్రి, బెజుగం శ్రీనివాస్, జగన్ రెడ్డి, రవి, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రారంభమైన దత్త జయంతి ఉత్సవాలు







కోరుట్ల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల రెండవ శిరిడిగా పేరుగాంచిన శ్రీ సాయి రామా దేవాలయంలో దత్త జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని తేదీ 8 12 2024 ఆదివారం నుండి ఏది 15 12 2024 ఆదివారం వరకు సామూహిక గురు చరిత్ర పారాయణ మహా యజ్ఞం నిర్వహించబడుతున్నది ఇట్టి కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు గణపతి పూజ పుణ్యాహవాచనం గోపూజ పంచగవ్య ప్రాచనము అష్టోత్తర శత (108) కలశ స్థాపన లక్ష్మీ సమేత దత్తాత్రేయ స్వామి వారి అష్ట కలశ స్థాపన వాస్తు యోగిని నవగ్రహ మంట పారాధన లక్ష్మి గణపతి హెూమం దత్తాత్రేయ స్వామి హెూమం 108 మంది భక్తులచే సామూహిక గురు చరిత్ర పారాయణ ప్రారంభించారు దత్తాత్రేయ స్వామి వారికి సాయినాథుని ఉత్సవమూర్తులకు ప్రత్యేక పల పంచామృతాలతో అభిషేకంలో నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ జగిత్యాల డివిజన్ పరిశీలకులు ఎం రాజమొంగిలి పారాయణం చేసిన భక్తులు సాయినాథుని భక్తులు పట్టణ పుర ప్రముఖులు దేవాలయ అర్చక సిబ్బంది పాల్గొనట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కే కాంతరెడ్డి తెలిపారు

# నూతన గ్రామ పంచాయతీ భవన ప్రారంభం...

## ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్







కోరుట్ల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం కల్లేడ గ్రామంలో 20 లక్షల నీదులతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ మహిళా సంఘం సభ్యులు నిదులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేయగా నిధుల మంజూరుకు హామీ ఇచ్చారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారం అభివృద్ధి చర్చ కోసమే గ్రామ సచివాలయం గ్రామ పంచాయతీ భవనం అన్నారు జగిత్యాల అభివృద్ధి కోసమే ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని లక్ష్మి పూర్ నుండి గుత్రాజ్ పల్లి, కల్లెడ వరకు బిటీ రోడ్డు మంజూరు చేసి పనులు కూడా పూర్తి కవచ్చాయన్నారు మహిళా సంఘం భవనానికి విశ్వ బ్రాహ్మణ కుల సంఘం భవనం కు నిధులు మంజూరు చేస్తానని గ్రామంలో కుల మత తేడా లేకుండా అన్ని వర్గాల అభివృద్ధి కి కృషి చేస్తానన్నారు దేశంలో రైతు రుణమాఫీ ఒక చరిత్ర అన్నారు ఏక కాలంలో 20 వేల పైగా రుణ మాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేయటం కోసమే రుణమాఫీ అన్నారు జనవరి నుంచి ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లో పెద మధ్యతరగతి వారికి ప్రాధాన్యం అన్నారు జగిత్యాల నియోజకవర్గంలో విద్య వైద్యం ప్రత్యేక దృష్టి సారిస్తానని 100 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కంప్లెక్స్ మంజూరు చేయటం జరిగింది ముఖ్యమంత్రికి జగిత్యాల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు 500 కోట్లతో మెడికల్ కళాశాల పనులు జరుగుతున్నాయినీ రోడ్డు ప్రమాదాల భారిన పడ్డ వారి కోసం 14 కోట్లతో క్రిటీకల్ కేర్ యూనిట్ నిర్మాణం జరుగుతుందన్నారు భీర్ పూర్ మండలానికి కేజీబీవీ మంజూరు చేయటం జరిగిందని అర్బన్ రూరల్ మండలం రి ఆర్గనైజ్ చేస్తానన్నారు కల్లెడ గుత్రాజ్ పల్లి ప్రభుత్వ స్థలంలో మంచి ప్రభుత్వ సంస్థను ముఖ్యమంత్రి సహకారంతో తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు ఈకార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సందీప్ రావు మాజీ సర్పంచ్ మహేశ్వర రావు మాజీ ఎంపీటీసీ పరశురాం గౌడ్ ఎంపీఓ రవి బాబు ఏఈ రాజా మల్లయ్య సీనియర్ నాయకులు రాజన్న మహేశ్వర రావు రామచంద్రం అంకతి గంగాధర్ బాల ముకుందం నక్కల రవీందర్ రెడ్డి నారాయణ రెడ్డి దమ్మ సురేందర్ రెడ్డి శ్రీనివాస్ రమేష్ అంజి మల్లేష్ గాదె శ్రీనివాస్ సురేష్ నాయకులు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా అయ్యప్ప అష్టాదశ కలశ పూజ...

## అన్న ప్రసాద వితరణ... విరాళాల అందజేత...



కోరుట్ల పట్టణ అయ్యప్ప దేవాలయ ఉపాధ్యక్షులు తులసి కృష్ణ స్వామి 18వ దీక్ష సందర్భంగా అయ్యప్ప అష్టాదశ కలశ పడిపూజ వైభవంగా నిర్వహించారు అరటి చెట్లతో మండపాలు వేసి పూలతో అందంగా అలంకరించారు పాలెపు రాముశర్మ వైదిక నిర్వహణలో అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకాలు 18వ సారి దీక్ష చేపట్టిన సందర్భంగా తులసి కృష్ణ దంపతులకు అష్టాదశ కలశాలతో మంగళ స్నానాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు అనంతరం అయ్యప్ప దేవాలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి ధర్మ దండం నారికేళ చెట్టు తులసి కృష్ణ కు అందజేశారు ఈ పూజ సందర్భంగా దేవాలయ అభివృద్ధి పనులకు తనవంతుగా 25,116 రూపాయలు తులసి కృష్ణ విరాళం ప్రకటించారు ఆలయ కమిటీ సహాయ కార్యదర్శి శ్రీరాముల శ్రీనివాస్-రమ దంపతులు 21,116 రూపాయలు విరాళంగా అందించారు అలాగే నాగుల పేట వాస్తవ్యులు ఉప్పరపెల్లి నాగరాజు-నవ్య దంపతులు 21,116 రూపాయలు విరాళంగా సమర్పించారు ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులు స్వాములు అన్న ప్రసాదాలు స్వీకరించారు ఈకార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురు స్వామి తో పాటు దేవాలయ ప్రధాన అర్చకులు పాలెపు రాము శర్మ అయ్యప్ప దీక్ష స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వాములకు ముస్లిం సోదరుడి అన్నదానం...

**మెట్ పల్లిలో మత సామరస్యాన్ని చాటుకున్న ఖుతుబొద్దీన్ పాషా...**



మెట్ పల్లి డిసెంబర్ 08 (వుదయం విలేఖరి) మతాలకు అతీతంగా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు ఓ ముస్లిం సోదరుడు మెట్ పల్లి పట్టణంలో అయ్యప్ప స్వాములకు భక్తులకు అన్నదానం చేసి అందరికి ఆదర్శంగా నిలిచారు మెట్ పల్లి మర్కజి ఇంతేజామీ కమిటీ మిల్లతే ఇస్లామీయా అధ్యక్షులు ఖుతుబొద్దీన్ పాషా మెట్ పల్లి పట్టణంలోని టీపీసీసీ డెలికేట్ కల్వకుంట్ల సుజిత్ రావు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తో పాటు పలువురు అయ్యప్ప స్వాములకు భక్తులకు కులమతాలకు అతీతంగా అన్నదానం చేసి మతసామరస్యాన్ని చాటుకున్నారు ఖుతుబొద్దీన్ పాషా దగ్గరుండి స్వాములకు భోజనాన్ని వడ్డించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో రోజులుగా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయాలనుకుంటున్నానని ఆ కోరిక నేడు నెరవేరిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు మతాలను పక్కన పెట్టి మెట్ పల్లి మర్కజి ఇంతేజామీ కమిటీ మిల్లతే ఇస్లామీయా అధ్యక్షులు ఖుతుబొద్దీన్ పాషా అన్నదానం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు అయ్యప్ప స్వాములు మతసమరస్యానికి ప్రతీకగా శబరిమలై వెళ్లే ప్రతి ఒక్క అయ్యప్ప భక్తుడు ఏరిమెలిలో ఉన్న వావరు స్వామిని దర్శించుకున్న తరువాతే అయ్యప్ప స్వామిని దర్శించుకుంటారని ఖుతుబొద్దీన్ పాషా అన్నారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి బైండ్ల శ్రీకాంత్ కల్లెడ గంగాధర్ సాగర్ అమ్ముల పవన్ భరత్ మహబూబ్ అన్వర్ శీను తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ ను నిషేధిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం...

**16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి**



కోరుట్ల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) ప్లాస్టిక్ ను నిషేధిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదామని కోరుట్ల మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి ప్రజలను కోరారు ఆదివారం వార్డులో పలు మహిళా సంఘాల సభ్యులకు జుట్ బ్యాగులను పంపిణీ చేశారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ బ్యాగులు వాడడం వల్ల మనిషికి ఎంతో నష్టం జరుగుతుందన్నారు ప్లాస్టిక్ భూమిలో ఉండిపోయి రాబోయే రోజుల్లో అనేక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయన్నారు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ బ్యాగులను నిషేధించాలని కోరారు ఏ వస్తువుకు వెళ్లిన మన ఇంటి నుండే బట్ట సంచులను కానీ జుట్ బ్యాగులను తీసుకెళ్లాలని కోరారు ఇండ్లలోనీ చెత్తను రోడ్డుపైన మురికి కాలువలలో వేయకూడదన్నారు తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ ఆధ్వర్యంలో వచ్చే చెత్త బండికి అందించాలని కోరారు

ఈకార్యక్రమంలో ఆర్పి పావని మహిళా సంఘాల ప్రతినిధులు గుడిసెల తుక్కమ్మ కాశమ్మ బలిజ లావణ్య తదితరులు పాల్గొన్నారు

# రివర్స్ మార్టిగేజ్... సీనియర్ సిటీజన్లకు వరం...



కోరుట్ల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) సీనియర్ సిటిజెన్లకు పోషణ ఆర్థికావసరాల కోసం రివర్స్ మార్టిగేజ్ ఒక వరం లాంటిదని తెలంగాణ అల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ పేర్కొన్నారు ఆదివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సీనియర్ సిటీజన్స్ అస్సోసియేషన్ కౌన్సెలింగ్ సమావేశ మందిరంలో రివర్స్ మార్టిగేజ్ అనే వయోవృద్ధుల పోషణ కోసం బ్యాంకు నుండి అప్పు పొందే విషయంలో అవగాహన సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వయోవృద్ధుల పోషణ రక్షణ సంక్షేమ చట్టం 2007 నియమావళి 2011 మేరకు తల్లిదండ్రులను పట్టించుకోకుండా వారిని సంరక్షించకుండా ఉంటున్న వారి పిల్లలపై ఆ వృద్ధ తల్లిదండ్రులు సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారి అయిన ట్రిబ్యునల్ అధికారికి ఫిర్యాదు చేస్తే ఆ తల్లిదండ్రుల పేరిట పట్టా ఉన్న ఆస్తిని బ్యాంకులో రివర్స్ మార్టిగేజ్ చేయించి ప్రయోజనాలు పొందేలా చేస్తారన్నారు ఆ వయోధికులైన తల్లిదండ్రులు బతికున్నంత వరకు తగు పోషణ ఖర్చులు ఆ బ్యాంకు ద్వారా పొందే వీలుందని ఆ తల్లిదండ్రుల మరణాంతరవే వారి వారసులు ఆ మరణించిన సీనియర్ సిటిజన్లు తీసుకున్న అప్పును వడ్డీతో సహా బ్యాంకుకు చెల్లిస్తేనే ఆ వారసుల పేరిట బ్యాంకు ఆ ఆస్తిని బదిలీ చేస్తుందని ఆ వారసులు అప్పు చెల్లించడానికి నిరాకరిస్తే అప్పుడు ఆ బ్యాంకు వారు ఆ ఆస్తిని వేలం వేసి విక్రయించగా వచ్చిన డబ్బును అప్పు.వడ్డీ తీసుకొని మిగిలిన డబ్బులు ఆ వారసులకు అందజేస్తారని తెలిపారు ఈ రివర్స్ మార్టిగేజ్ అప్పును ఆదాయంగా పరిగణించరని కాబట్టి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం సంబంధించిన సీనియర్ సిటిజన్స్ కు లేదని హరి అశోక్ కుమార్ వివరించారు ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు పిసి హన్మంత రెడ్డి సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్ కోశాధికారి వేల్ముల ప్రకాష్ రావు నాయకులు సింగం భాస్కర్ యాకూబ్ హుస్సేన్ డివిజన్ల మండలాల గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదం లో పోలీస్ కానిస్టేబుల్స్ మృతి పట్ల మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు దిగ్భ్రాంతి



హైదరాబాద్, డిసెంబర్08వుదయం ప్రతినిధి): సిద్దిపేట కు చెందిన ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్స్ పరందాములు (పెద్దకోడూరు) వెంకటేశ్వర్లు (గాడి చెర్ల పల్లి) రోడ్డు ప్రమాదం లో మృతి చెందగా మృతి పట్ల మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. తన సంతాపాన్ని తెలియజేసారు.. ఈ సందర్భంగా మాట్లాడుతు పోలీస్ ఉద్యోగం లో నిబద్ధత కలిగిన యువ కానిస్టేబుల్స్ మృతి చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.. కానిస్టేబుల్ ఉద్యోగుల గా కాకుండా సామాజిక సేవకులుగా, వీరు యువకులకు ఎంతో స్ఫూర్తి నిచ్చారని, సిద్దిపేట లో జరిగిన హాఫ్ మారతాన్ యువకుల్లో ఎంతో చైతన్యం తెచ్చారని ఉచిత కానిస్టేబుల్ కొంచింగ్, ఇతర సామాజిక సేవల్లో వారు అందించిన సేవలను కొనియాడారు... ఇంకా సమాజం లో ఎన్నో చేయాల్సిన వీరికి ఇలా జరగడం చిన్న వయస్సులోనే తీరని లోకానికి వెళ్లడం బాధాకరమన్నారు... వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానాని, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పండి

## బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశా నిర్దేశం





హైదరాబాద్, డిసెంబర్08వుదయం ప్రతినిధి): రాష్ట్రంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పాలని బీఆర్ ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్... ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశా నిర్దేశం చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌస్ లో బీఆర్ ఎస్ శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులతో కేసీఆర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టకుండా వ్యవసాయ రంగానికి చేస్తున్న అన్యాయాల పైన అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు. రేవంత్ సర్కార్...రైతు భరోసాను పక్కనబెట్టిన వైనాన్ని సభలో ఎండగట్టాలని ఆదేశించారు. రైతు రుణమాఫీని అరకొరగా అమలు చేసిన విషయాన్ని సహేతుకంగా వివరించాలని కోరారు. వరికి బోనస్, వ్యవసాయ కూలీలకు ఆర్థిక సాయం తదితరాంశాలపై సర్కారును నిలేయాలని మార్గదర్శనం చేశారు. గురుకులాల్లో నెలకొన్న సంక్షోభం, బడుగు, బలహీనవర్గాలకు జరుగుతున్న అన్యాయం, గురుకులాల బాట పేరుతో చేపట్టిన కార్యక్రమం ఆధారంగా వచ్చిన నివేదికపైనా చర్చించాలని కోరారు. హైదరాబాద్ ఫార్మాసిటీ భూములను సేకరించి, పరిశ్రమల ఏర్పాటుకు సిద్ధంగా ఉన్న ప్రభుత్వం, రాష్ట్రంలోని 20 చోట్ల ఫార్మా విలేజుల పేరిట పేద రైతుల భూములను గుంజుకుంటున్న తీరును, అందులోని కుట్రలను బట్టబయలు చేయాలని కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు. వీటన్నింటిపై ప్రశ్నిస్తే.. ప్రతిపక్ష పార్టీలు, ముఖ్యంగా బీఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులను అక్రమంగా అరెస్టు చేసిన విషయాన్ని అసెంబ్లీ సమావేశాల ద్వారా ప్రజల దృష్టికి తీసుకుపోవాలని కోరారు. గ్రామ పంచాయతీల్లో నెలకొన్న సమస్యలపైనా, నిధుల లేమి పైనా సర్కారు తీరును ఎండగట్టాలని సూచించారు. సర్పంచులకు విడుదల చేయాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దళిత బంధుకు రెండో విడత డబ్బులు విడుదల చేయకపోవటం, ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, గిరిజన డిక్లరేషన్ల అమలుకోసం అసెంబ్లీ వేదికగా సర్కారుపై ఒత్తిడి తేవాలంటూ కేసీఆర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశా నిర్దేశం చేశారు.



ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో "తెలంగాణ" మాస పత్రిక ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# నగరంలో అన్ని రకాల డీజిల్, పెట్రోల్ వాహనాలను నిషేదించాలి

- డీజిల్ ఆటోలు నిషేధించాలన్న ముఖ్యమంత్రి ఆదేశం హర్షనీయం.
- తక్షణమే నగరంలో పెట్రోల్, డీజిల్ వాహనాల విక్రయం ఆపాలి.
- ?తెలంగాణ వ్యాప్తంగా నగరాలు, పట్టణాల్లో ఒక ఈవీ పాలసీ తీసుకురావాలి.
- ?ముఖ్యమంత్రి రేవంతరెడ్డికి ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ ' విజ్ఞప్తి.

హైదరాబాద్, డిసెంబర్ 08: హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చేందుకు డీజిల్ ఆటోలను నగరం నుంచి బయటకు పంపేలా చర్యలు తీసుకోమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశిస్తూ పర్యావరణ పరిరక్షణ పట్ల అంకితభావం ప్రదర్శించడం అభినందనీయమని 'ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ ' పేర్కొంది. ఇటీవల సీఎం రేవంత్ డీజిల్ ఆటోలపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీహెచ్ రంగయ్య ఆదివారం కౌన్సిల్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. మూసినది ప్రక్షాళన, హైడ్రా చట్టం తదితరాలతో సీఎం రేవంత్ పర్యావరణ వాదిగా నిరూపించుకుంటున్నారని, పర్యావరణ పరిరక్షణకు డీజిల్ ఆటోలు మాత్రమే కాకుండా నగరంలో అన్ని రకాల పెట్రోల్, డీజిల్ వాహనాలను నిషేదించాలని ఆయన కోరారు. కళ్ళ ముందు డీల్లీ నగరం దారుణ ఘటనలు చూసైనా ఈ నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేవలం డీజిల్ ఆటోలపైనే చర్యలు తీసుకోవాలని ఆదేశించడం..... ప్రతిసారీ పేదవారిపైనే చర్యలా అన్న విమర్శలు సామాన్యుల నుంచి వస్తున్నాయని రంగయ్య పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నగరాలు, పట్టణాల్లో డీజిల్, పెట్రోల్ వాహన నిషేదానికి ఒక ప్రత్యేక పాలసీ రూపొందించాలని కోరారు. నిండా మునిగాక చేసేదేముండదన్న నిజాన్ని డీల్లీ నగరం నిరూపిస్తోందని, చేతులు కాలాక ఆకులు పట్టుకునే విధానానికి స్వస్తి పలకాలనీ హెచ్చరించారు. నగరంలో పొట్టకూటికోసం ఆటోలు నడుపుకొనే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా, ఆయా ఆటోలు విద్యుత్ వాహనంగా మార్చుకొనేందుకు పూర్తి సహకారం ఇవ్వాలని, లేదంటే డీజిల్, పెట్రోల్ వాహనం స్థానే ప్రభుత్వమే కొత్త విద్యుత్ వాహనం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 40 కిలోమీటర్లు లేని మూసినది అభివృద్ధి, ఆధునీకరణకు లక్షా 50వేల కోట్ల నిధులు ఖర్చుకు సిద్ధపడ్డ ప్రభుత్వం పెట్రోల్,డీజిల్ ఆటో వాహనాల విషయంలో సహేతుకమైన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతేగాక నగరంలో తక్షణమే పెట్రోల్ –డీజిల్ వాహన విక్రయాలను నిలిపివేసి ప్రభుత్వం తన నిబద్ధత చాటుకోవాలని కోరారు.